తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

RNI NO.TELTEL / 2013 /50370

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 21.03.2025 | సంపుటి : 11 సంచిక : 247 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

దండకారణ్యంలో నెత్తుటేరులు

ఒకే రోజు బీజాపూర్, కాంకేర్ జిల్లాలో భీకర ఎన్‌కౌంటర్లు

రెండు ఘటనల్లో 30 మంది మావోయిస్టులు మృతి

ఎదురుకాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన జవాను • 26 మంది మావోయిస్టుల మృతదేహాల గుర్తింపు

ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం

ఛత్తీస్‌గఢ్ జిల్లాలో ఈ ఏడాదిలో చోటుచేసుకున్న రెండో అతిపెద్ద ఎన్‌కౌంటర్

బీజాపుర్, కాంకెర్ (జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. ఒకేరోజు బీజాపుర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా అమరుడైనట్లు అధికారులు వెల్లడించారు. బీజాపుర్,దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలో 26 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

మిగతా 2లో..

ఇది విజయంగా ప్రకటించుకున్న అమిత్‌షా

2026 నాటికి మావోయిస్టు రహితంగా భారత్‌గా మారుస్తాం

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్లపై కేంద్రహోంమంత్రి

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో 22 మావోయిస్టులు మృతి చెందిన ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని

మిగతా 2లో..

నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసి బీఆర్ఎస్ ఓటమి

రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసింది వాస్తవం • ఉన్నది చెప్తే పరువుపోతదా?

నెలరోజుల్లో గ్రూప్-2, 3 నియామకాలు • ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం

కారుణ్యనియామకాలపై గతంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారు

మిస్‌వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్

'బిల్డ్ నౌ పోర్టల్' ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు

మిగతా 2లో..

పాదయాత్ర చేస్తా.. బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెస్తా

విషప్రచారంతోనే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది

అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు

సూర్యాపేట సభలో కేటీఆర్

సూర్యాపేటప్రతినిధి(జనంసాక్షి): ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు.

మిగతా 2లో..

ఫోన్ ట్యాపింగ్ కేసులో

హరీశ్‌కు భారీ ఊరట

ఆయనపై నమోదైన కేసు కొట్టివేత

మాజీ డిసిపి రాధాకిషన్‌పై కేసు కూడా..

2లో

బెట్టింగ్ యాప్స్‌లో కేసులో

టాలీవుడ్ ప్రముఖులపై కేసులు

రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌లపై నమోదు చేసిన పోలీసులు

2లో

బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

2లో

'మిస్ వరల్డ్' పోటీలకు

హైదరాబాద్ ఆతిథ్యం

మే 7 నుండి 31వరకు నిర్వహణ • తెలంగాణఖ్యాతి..పర్యాటకానికి మహర్దశ

ప్రపంచస్థాయి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశం

రాజకీయ కోణంలో పోటీలను చూడొద్దు • ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం

మిగతా 2లో..

నేటి నుంచి 'పది' పరీక్షలు

2లో

ఉదయం 9.30 నుంచి ప్రారంభం

5 నిమిషాల గ్రేస్ పీరియడ్

పక్కాగా ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

చిరంజీవికి అరుదైన గౌరవం

2లో

యూకె పార్లమెంట్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం అందజేత

భారత్ అమెరికాపై టారీఫ్‌లు

తగ్గిస్తుందని ఆశిస్తున్నా

ట్రంప్ ఆశాభావం

వాషింగ్టన్(జనంసాక్షి): భారత్ విధించే టారిఫ్‌లు తగ్గింపు విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారింది. న్యూదిల్లీ సుంకాలను తగ్గించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేశారు. తాజాగా ఆయన ట్రీట్‌బాట్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో ఓ సందర్భంలో ఆయన మాట్లాడుతూ భారత్ పన్నులు తగ్గించేందుకు అంగీకరించిందని.. అదంతా తన ఘనతే అని చెప్పుకొచ్చారు. తాజాగా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ "భారత్ టారిఫ్‌లను గణనీయంగా తగ్గించే అవకాశం ఉన్నట్లు నమ్ముతున్నాను. కానీ, ఏప్రిల్ 2 నుంచి వారెంత విధిస్తే.. మేమూ అంతే విధిస్తాం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఆయన ఏప్రిల్ 2ను లిబరేషన్‌డేగా అభివర్ణిస్తుండటం గమనార్హం. వాణిజ్య యుద్ధాల

మిగతా 2లో..

ట్రంప్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయి

ఆయనతో ఫోన్‌కాల్‌లో సంభాషణపై జెలెన్‌స్కీ వివరణ

కీవ్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో బుధవారం ఫోన్‌లో మాట్లాడిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కాల్‌లో ట్రంప్ నుంచి తాను ఎలాంటి ఒత్తిడి ఎదుర్కోలేదని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన విలేకరులతో

మిగతా 2లో..

ఐపీఎస్ అధికారి

అభిషేక్ మహంతికి స్వల్ప ఊరట

డీవోపీటీ ఉత్తర్వులపై 24 వరకు హైకోర్టు స్టే

హైదరాబాద్(జనంసాక్షి): ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఏపీలో రిపోర్టు చేయాలంటూ డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులపై ఈనెల 24 వరకు స్టే విధించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న

మిగతా 2లో..

పశ్చిమాసియాలో

మళ్లీ ఉద్రిక్తతలు

గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 70 మంది మృతి

గాజా(జనంసాక్షి): ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు- స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనా వాసుల కదలికలను

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
21.03.2025

చిరంజీవికి అరుదైన గౌరవం

హైదరాబాద్(జనంసాక్షి):ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

ట్రంప్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయి

మాట్లాడారు.రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన అవసరాల జాబితాను కీవ్ రూపొందిస్తున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. అందులో ఇంధన మౌలిక సదుపాయాలు మాత్రమే కాకుండా రైలు, ఓడరేవు సౌకర్యాలు ఉండవచ్చన్నారు. రష్యాతో పాకిక్ష కాల్పుల విరమణకు సంబంధిత పత్రం వచ్చేవరకు దాడులు కొనసాగుతూనే ఉంటాయని పేర్కొనడం గమనార్హం. రష్యా ఆక్రమించిన జపోరిజ్జియా అణువిద్యుత్ ప్లాంట్ గురించి చర్చించినట్లు తెలిపారు. దానిని తమకు తిరిగిఇస్తే.. దాని ఆధునికీకరణ, పెట్టుబడుల్లో అమెరికా ప్రమేయంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపానని జెలెన్‌స్కీ వెల్లడించారు. ట్రంప్ ఉక్రెయిన్‌లో పర్యటించనున్నారా అని ఓ విలేకరి ప్రశ్నించగా.. యుద్ధాన్ని ఆపేందుకు అది ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈసందర్భంగా అమెరికా అధ్యక్షుడితో ముఖ్యమైన, సానుకూల చర్చలు జరిగాయని ఆయన వెల్లడించారు.రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ముగించేందుకు ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీనిపై చర్చించేందుకు శ్వేతసౌధంలో ఇటీవల ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. ఆ సమయంలో విలేకరుల ఎదురుగానే ఇరువురు నేతల మధ్య వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. వాగ్వాదం నేపథ్యంలో కీవ్‌లోని ఖనిజాలకు సంబంధించిన ఒప్పందం కుదుర్చుకోకుండానే జెలెన్‌స్కీ యూఎస్ నుంచి వెనుదిరిగారు. అనంతరం తాము చర్చలకు సిద్ధమేనని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పడంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ట్రంప్ ఇటీవల ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజుల పాటు దాడులు నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. అయితే, ఒప్పందం కుదుర్చుకున్న కొన్ని గంటలకే ఇది ఉల్లంఘనకు గురైంది. ఈ దాడులు, ప్రతిదాడులు జరుగుతున్న సమయంలోనే రెండు దేశాలు 175 మంది యుద్ధ ఖైదీలను మార్పిడి చేసుకోవడం గమనార్హం. ఇక, బుధవారం జెలెన్‌స్కీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. దాదాపు గంటపాటు జరిగిన ఈ సంభాషణలో పుతిన్‌తో జరిపిన చర్చల పైనే ఎక్కువ సేపు మాట్లాడుకున్నట్లు ట్రంప్ తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో
హరీశ్‌కు భారీ ఊరట

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు-రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసి
బీఆర్ఎస్ ఓటమి

లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటిశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులో కోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని అన్నారు.

బండికి హైకోర్టులో భారీ ఊరట

హైదరాబాద్(జనంసాక్షి): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు.

వచ్చే ఏడాది.. పాదయాత్ర చేస్తా.. బీఆర్ఎస్‌ను అధికారంలోకి తెస్తా

మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. అని అన్నారు.

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్‌అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

భారత్ టారిఫ్‌లు తగ్గిస్తుందని ఆశిస్తున్నా

నేపథ్యంలో ఇరుదేశాల మధ్య పన్నుల విధానంలో కీలక మార్పులు చోటుచేసుకొంటాయన్న అంచనాల నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఒకవేళ పన్నుల తగ్గింపు నిర్ణయం వెలువడితే అది భారత ఆర్థికవ్యవస్థపై, వాణిజ్య మిగులు, ఫైనాన్షియల్ మార్కెట్లపై ప్రభావం చూపించనుంది. ముఖ్యంగా వ్యవసాయోత్పత్తులు, ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్, రంగాలు భారీ పోటీని ఎదుర్కోనున్నాయి. దీంతోపాటు భారత ప్రభుత్వానికి పన్నులు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న విషయం తెలిసిందే. ట్రంప్ భారత్‌లో పన్నుల విధానాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. గతంలో కూడా ఆయన మాట్లాడుతూ "భారత్ టారిఫ్ కింగ్" అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. భారత్-అమెరికా వాణిజ్య లోటు 100 బిలియన్ డాలర్లు ఉన్న విషయాన్ని కూడా ఆయన ఎత్తిచూపారు.మరోవైపు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ మాత్రం ఇటీవల మాట్లాడుతూ.. "మీరు నమ్మినా, నమ్మకపోయినా.. సుంకాలు, ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలు చేస్తున్నాయి.

దండకారణ్యంలో నెత్తుటేరులు

బీజాపుర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక, ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇక్కడ డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్లలో ఇది రెండో అతిపెద్ద ఘటన. ఫిబ్రవరి 9న బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మావోలు హతమమైన సంగతి తెలిసిందే. మొత్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు చోటుచేసుకున్న పలు ఎన్‌కౌంటర్లలో దాదాపు 90 మంది నక్సల్స్ మృతి చెందినట్లు అంచనా.

ఇది విజయంగా ప్రకటించుకున్న అమిత్‌షా

నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. "అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈనాడు మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపుర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అంద్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

'మిస్ వరల్డ్' హైదరాబాద్ ఆతిథ్యం

చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టు-బడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీ-ల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో

విద్యార్థినుల రక్షణపై నీలినీడలు

- చర్చకు దారి తీస్తున్న ఎస్సీ బాలికల వసతి గృహ ఘటన
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దళిత సంఘాలు

ఖమ్మం, (జనం సాక్షి) : వసతి గృహాల్లో బస చేస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. ఇటీవల గతంలో ఎన్నడూ లేనివిధంగా డైట్ చార్జీలను 40 శాతం పెంచింది. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో విద్యార్థుల రక్షణ కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ, వసతి గృహ సంక్షేమ అధికారులు, డివిజన్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది.

రక్షణపై నీలి నీడలు..!

ఖమ్మంలోని ఎన్ఎస్పి క్యాంపు లో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహం (బీ)లో బస చేస్తున్న విద్యార్థుల రక్షణ పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. అర్ధరాత్రి 11 గంటల తర్వాత ఒక ఆకతాయి దర్జాగా వసతిగృహంలోకి గేటు దూకి ప్రవేశించడం చిన్న విషయం కాదు. ఇది ముమ్మాటికి విద్యార్థుల రక్షణ పట్ల అధికారుల నిర్లక్ష్య ధోరణిని తేటతెల్లం చేస్తోంది. ఈ వసతి గృహంలో బస చేసే విద్యార్థినిలు ఖమ్మం నగరానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చి నాణ్యమైన విద్యను అభ్యసించాలని జిజ్ఞాసతో ఉన్నవారే. సుదూర ప్రాంతంలోని వసతిలో తమ పిల్లలు భద్రంగా ఉన్నారని తల్లిదండ్రులు ధైర్యంతో నిద్రిస్తున్నారు. వీరి రక్షణ బాధ్యత పూర్తిగా వసతి గృహ సంక్షేమాధికారిదే. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న ఘటనలు విద్యార్థుల రక్షణ విషయంలో అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. దీంతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఒకింత భయపడాల్సిన పరిస్థితులు దాపురించాయి.

20 రోజుల్లో మారిన పరిస్థితులు

ఎస్సీ బాలికల వసతి గృహం (బి)లో ఈ విద్యా సంవత్సరం మొదటి నుండి మొన్నటి వరకు ఎలాంటి ఘటనలు జరగలేదు. విద్యార్థుల రక్షణ విషయంలో గతంలో ఇక్కడ పనిచేసిన వసతి గృహ సంక్షేమ అధికారి ఝాన్సీరాణి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఇటీవల ఆమె పదవి విరమణ చేయడంతో పక్కనే ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహం (ఏ) వసతి గృహ సంక్షేమాధికారికి ఈ హాస్టల్ బాధ్యతలను అప్పగించారు. అయితే 20 రోజుల్లోనే ఇక్కడ పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. విద్యార్థినుల వసతిగృహంలోకి ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే అటెండర్ అర్ధరాత్రి చొరబడే ప్రయత్నం చేయడం అందరిని విస్మయానికి, ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన విద్యార్థినిల రక్షణ విషయంలో వసతి గృహ సంక్షేమ అధికారి, ఏ ఎస్ సి డి ఓ తీసుకుంటున్న రక్షణ చర్యల్లో డొల్లతనాన్ని బయటపెడుతోంది.

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి, దళిత సంఘాలు

ఎస్సీ వసతి గృహంలో జరిగిన ఘటనపై దళిత, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. పోలీసులు సైతం రాత్రి వేళల్లో ఈ వసతి గృహాల వైపు పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నాయి.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

భూపాలపల్లి, మార్చి 20 (జనంసాక్షి): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత, విద్యార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి, నివారించాలని, డ్రగ్స్, గంజాయి విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకుని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యులు, బందువులకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఎస్పి సూచించారు. దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే చాల దుష్పరిణామాలు, చూపుతాయని పేర్కొన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి సంబధిత సమాచారం తెలిస్తే 87126 58111 నెంబర్ కు ఫోన్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు.

అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల న్యాయమైన
డిమాండ్లను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

హైదరాబాద్, మార్చి 20 (జనంసాక్షి) : అంగన్‌వాడీ, ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్స్యూరెన్స్, విఆర్ఎస్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలను ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేశారు. వీరి సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్రప్రభుత్వం అనేక సందర్భాల్లో హామీ ఇచ్చినప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని, తక్షణమే వీరి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ ప్రయివేటీకరణతో పాటు, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని, పీఎంశ్రీ పథకాన్ని రాష్ట్రంలోని 28 జిల్లాల్లోని 56 కేంద్రాల్లో ప్రారంభించి, మొబైల్ అంగన్వాడీల పేరుతో కొత్త విధానాన్ని తెస్తున్నదని, దీంతో పేదలు అంగన్వాడీ కేంద్రం అందిస్తున్న సేవలకు దూరమవుతారు. ఫలితంగా ఐసీడీఎస్ బలహీనపడి మూతపడే ప్రమాదముందని తెలిపారు. తక్షణమే పీఎంశ్రీ పథకంతోపాటు, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను రాష్ట్రంలో పూర్తిగా రద్దుచేయాలని, వీరికి రావాల్సిన 10 నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్లకు పిక్స్‌డ్ వేతనం రు.18వేలతో పాటు, టార్గెట్ రద్దు లాంటి అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి, పరిష్కారానికి ఐఏఎస్ అధికారితో కమిటీ వేసి, ఆ ప్రతిపాదనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఎన్నికల సందర్భంగా హామీనిచ్చిందని, కానీ వీరి సమస్యలు పరిష్కారం కాలేదని, సెలవులు, ఏఎన్సీ, పిఎస్సి తదితర టార్గెట్స్ రద్దు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, అన్ని ఆసుపత్రుల్లో ఆశాలకు రెస్ట్‌రూం ఏర్పాటు, పారితోషికాల్లో సగం పెన్షన్ తదితర న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గంగారాం చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్

- చెరువులో మట్టి నింపుతున్న వారిపై చర్యలకు ఆదేశం

హైదరాబాద్, మార్చి 20 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి మండలం చందానగర్‌లోని గంగారం చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం ఉదయం పరిశీలించారు. ఈ పర్యటనలో చందానగర్ కార్పొరేటర్ మంజుల, హైడ్రా అధికారులు, ప్లాట్ ఓనర్లున్నారు. గంగరాం చెరువులో డంపింగ్ జరుగుతున్నా.. హైడ్రా కట్టడి చేయలేకపోతోందని స్థానిక శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. గంగారం చెరువులో డంపింగ్ ఎవరు చేస్తున్నారు? డంపింగ్ చేసిన వారిపై కేసులు పెట్టారా? తదితర వివరాలను స్థానిక ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత మీడియాతో కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడారు. 2023 డిసెంబరులో డంపింగ్ చేసిన వారిపై ఇరిగేషన్ అధికారులు కేసులు పెట్టగా.. తాజాగా హైడ్రా డీఆర్ ఎఫ్ లేక్ ప్రొటెక్షన్ గార్డులు కూడా చందానగర్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారని కమిషనర్ చెప్పారు. చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలు ఆగాలంటే హైడ్రా పోలీసు స్టేషన్ అవసరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావించారు.. త్వరలోనే ఇది ప్రారంభమౌతుందన్నారు. డంపింగ్‌ను ఆపడానికి హైడ్రా పోలీసు స్టేషన్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. వాహనాలను, డ్రైవర్లను అరెస్టు చేయడం కాదు.. మూలాలను తెలుసుకుని వారిపై కేసులు పెట్టాల్సినవసరం ఉందన్నారు. హైడ్రా పోలీసు స్టేషన్ వచ్చేవరకూ స్థానిక పోలీసు స్టేషన్లో కేసులు పెడతామని.. ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువుల్లో డంపింగ్ జరగకుండా చూస్తామన్నారు. ప్రతి చెరువు దగ్గర హైడ్రా లేక్ ప్రొటెక్షన్ కమిటీ గార్డులుంటారని 24 గంటలూ తనిఖీలుంటాయని చెప్పారు. అనంతరం అయ్యప్ప సొసైటీ – బొరబండకి చేరువలో వున్న సున్నం చెరువును కూడా హైడ్రా కమిషనర్ సందర్శించారు. అక్కడ చెరువు పునరుద్ధరణ పనులకు ఆటంకాలపై సమీక్షించారు. వచ్చే వర్షాకాలానికి చెరువు అభివృద్ధి పనులు పూర్తి కావాలని అధికారులకు సూచించారు.

కేటీఆర్ జిల్లాల ప్రయాణానికి
బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ దక్షిణాఫ్రికా మద్దతు

- సౌత్ ఆఫ్రికా బీఆర్ఎస్ ఎన్నారై ప్రెసిడెంట్ నాగరాజు గుర్రాల

హైదరాబాద్, మార్చి 20 (జనంసాక్షి) : కేటీఆర్ జిల్లాల ప్రయాణానికి బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ దక్షిణాఫ్రికా మద్దతు తెలుపుతున్నట్టు సౌత్ ఆఫ్రికా బీఆర్ఎస్ ఎన్నారై ప్రెసిడెంట్ నాగరాజు గుర్రాల తెలిపారు. నాగరాజు గుర్రాల మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వందలాది ఉద్యమకారుల త్యాగఫలితంగా ఏర్పడి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడానికి గట్టి అడుగులు వేసిందని, ఈ సందర్భంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్ని జిల్లాల్లో పర్యటించడం తలపెట్టడం, పార్టీ శ్రేణులతో మమేకమై ప్రజల సమస్యలను సమీక్షించడం, అభివృద్ధి మార్గాన్ని చర్చించడం పట్ల మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపుతున్నానని తెలిపారు. 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో తెలంగాణ సమాజంతో బీఆర్ఎస్ గాఢమైన అనుబంధాన్ని నెలకొల్పిందని, గతంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, పార్టీ శ్రేణులు గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకుని నిలబడిన విధానం ప్రశంసనీయమని తెలిపారు. ఈ పర్యటనల ద్వారా బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత నూతనోత్తేజాన్ని నింపాలని, ప్రస్తుత రాజకీయ పరిస్థుతుల దృష్ట్యా, తెలంగాణ ప్రజలకు మళ్లీ బీఆర్ఎస్ పరిపాలన అవసరమని, ప్రభుత్వ వైఫల్యాలను బయట పెట్టి, బీఆర్ఎస్ సిద్ధాంతాలను, ప్రజా సేవను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మనం కృషి చేయాలని, బీఆర్ఎస్ పార్టీ త్వరలో మరింత శక్తివంతంగా ముందుకు సాగి, మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ప్రభుత్వ తీరును ఎదుర్కొని, తెలంగాణ ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందించేందుకు, బీఆర్ఎస్ పార్టీ మరింత ఉత్సాహంతో పనిచేయాలని కోరారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, మార్చి 20 (జనం సాక్షి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువతకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.గురువారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు.నూతనంగా ఎన్నికైన యూత్ సభ్యులకు ఎంఎల్ఏ శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొంది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు. రాజీవ్ యువవికాసం పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంజూరు చేస్తుందని,ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణంను మంజూరు చేస్తామని అన్నారు.60 నుంచి 80 శాతం వరకు రాయితీతో,ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని,ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందనీ, జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది అని తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలో నియోజకవర్గంలో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని, మహిళల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలో పాల డైరీల ఏర్పాటు కోసం ముల్కనూర్ డైరీలో ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు.

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ ఖో-ఖో పోటీలకు గోగు నారాయణఎంపిక

వరంగల్ ఎంజీఎం, మార్చి 20(జనంసాక్షి) : వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గోగు నారాయణ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి ఎంప్లాయిస్ ఖో-ఖో పోటీలకు ఎంపిక య్యారు. జనవరి నెలలో హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఖో-ఖో ఫైనల్ సెలక్షన్ లో వరంగల్ జిల్లా తరఫున పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక అయ్యానని నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.న్యూఢిల్లీ లోని వినయ్ మార్గ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో ఈ నెల 21 వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో తెలంగాణ రాష్ట్ర సవిల్ ఎంప్లాయిస్ పురుషుల ఖో-ఖో జట్టు తరఫున పాల్గొంటున్నానని నారాయణ తెలిపారు .

భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

- రూ.61 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, మార్చి 20 (జనం సాక్షి): భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం సాయంత్రం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో రూ.61 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

పుల్లూరిరామయ్యపల్లిలో రూ.7 లక్షలతో పెద్దమ్మ తల్లి టెంపుల్ కాంపౌండ్ వాల్ మరియు బోరు ఏర్పాటు. మంజూరునగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో రూ.4 లక్షలతో బోరు ఏర్పాటు. గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రూ.10 లక్షలతో మంచి నీటి బోరు, వాష్ రూమ్ రిపేర్స్ పనులు. భూపాలపల్లిలో రూ.20 లక్షల వ్యయంతో యానిమల్ కేర్ సెంటర్ ఏర్పాటు. కాకతీయ కాలనీలో రూ.5 లక్షలతో పోచమ్మ తల్లి టెంపుల్ కాంపౌండ్ వాల్ ఏర్పాటు. కారల్ మార్క్స్ కాలనీలో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ లో సీసీ ఫ్లోరింగ్ మరియు కాంపౌండ్ వాల్ పనులు. కారల్ మార్క్స్ కాలనీలో రూ.5 లక్షలతో హనుమాన్ టెంపుల్ రిపేర్ పనులు. శంఖుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలను సమానంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అందుకు నిరంతరం పని చేస్తానని అన్నారు. ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా భూపాలపల్లి సుభాష్ కాలనీ లోని మజీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో
పెట్రోల్‌తో వ్యక్తి హల్చల్

మల్హార్, మార్చి20 (జనంసాక్షి) : మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహశీల్దార్ కార్యాలయంలో వల్లెంకుంట గ్రామానికి చెందిన నార శంకర్ అనే వ్యక్తి పెట్రోల్ బాటిల్ తో హల్చల్ చేసినట్లుగా తెలిసింది. అయితే బాధితుడు తన కుటుంబానికి సంబంధించిన భూమికి సంబంధించిన రికార్డులను అప్పటి విఆర్ఏ లు లేకుండా చేసి,వేరే వారికి అక్రమ పట్టా చేశారనే అక్కసుతోనే వెంట తీసుకొచ్చిన పెట్రోల్ బాటిల్ ను ఆర్ఐ టేబుల్ పై గట్టుగా కొట్టడంతో ఆర్ఐ,జూనియర్ అసిస్టెంట్ పై పడినట్లుగా తెలుస్తోంది.వెంటనే రెవెన్యూ అధికారులు పోలీసులకు సమాచారం అందించి, బాదితునిపై పిర్యాదు చేసినట్లుగా తెలిసింది.అయితే బాధితుడు మానసిక వ్యాధితో బాధపడుతున్నట్లుగా విశ్వనీయ సమాచారం.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
21 మార్చి 2025
తెలంగాణ

లోకానికి వేలుగులిచ్చే ఎన్‌టీపిసి కాంట్రాక్టు కార్మికుల

చీకటి బతుకులు

భారతదేశంలోనే అత్యంత ప్రాధాన్యత సంపాదించుకున్న రామగుండం ఎన్‌టీపిసి పవర్ ప్లాంట్, విద్యుత్ ఉత్పాదన లోనే ప్రధాన స్థానంలో ఉన్నది. రామగుండం ఎన్‌టీపిసి పవర్ ప్లాంట్ 1985 నుండి 2025 వరకు జాతీయ అంతర్జాతీయ ఎన్నో అవార్డులు రివార్డులు దక్కించుకున్నది.

ఈ పవర్ ప్లాంట్‌లో 5000 మంది కాంట్రాక్టు కార్మికులు పనులు చేయుచున్నారు. 1985లో కాంట్రాక్టు కార్మికుల ఒక రోజు వేతనము ఐదు రూపాయల నుండి ఏడు రూపాయల వరకు ఉండెను. నాడు 1985 నుండి 2023 వరకు కార్మికుని యొక్క పెరిగిన వేతనాలను దృష్టిలో పెట్టుకుంటే అప్పటికి ఇప్పటికి ఎలాంటి తేడా లేదు.ఎన్టిపిసి ఫ్లవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సరియైన గృహసతులు లేక అద్దె ఇంట్లో ఉంటూ ప్రతి కుటుంబంలో ఇద్దరు పిల్లలను పోషించుకునే పరిస్థితులు అనేక ఇబ్బందులకు దారితీస్తూ ఉన్న కుటుంబం వెల్ల తీసుకోవడం కోసం కార్మికులు అనేక పడరాన్ని పాట్లు పడుతూ ఉన్నారు.

ఎన్‌టిపిసి కాంట్రాక్టు కార్మికుల పైన ధర్నా చేస్తున్న క్రమంలో ఎన్‌టీపిసి యజమాన్యం సిఐఎస్ఎఫ్ వాళ్లతో దాడులు చేయించిన 22 ఆగస్ట్,2022 నుండి తమ న్యాయమైన హక్కుల కోసం ఎన్‌టీపిసి 2వ గేటు జ్యోతినగర్, రామగుండం 3500 మంది కాంట్రాక్టు కార్మికులు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేస్తున్న సందర్భంలో సిఐఎస్ఎఫ్ పోలీసులు, కార్మిక నాయకులు, కాంట్రాక్టు కార్మికులపై దుర్మార్గంగా లాఠీచార్జ్ చేసి తీవ్రంగా గాయపరిచినారు.., గాయపడ్డ కార్మిక నాయకులు ఇస్సంపెల్లి రాజేందర్, రాజయ్య, హాబీహుస్సేన్ అలాగే ఇతర కాంట్రాక్టు కార్మికులను పౌరహక్కుల సంఘం తెలంగాణ నాయకులు, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి, ఏఐటియు నాయకులు, సేకరించిన వివరాలు...

2018 సంవత్సరం లో,ఎన్‌టీపిసి యాజమాన్యానికి, కాంట్రాక్టు కార్మిక సంఘాల అలాగే ఎన్‌టీపిసి నాయకులకు మధ్య కాంట్రాక్టు కార్మికుల అగ్రిమెంట్ జరిగింది. ఈ ఒప్పందంలోని ప్రధాన మూడు అంశాలు,సీనియారిటీ ప్రమోషన్ పాలసీ, వయసుపైబడ్డ కాంట్రాక్టు కార్మికుల స్థానంలో వారి పిల్లలకు ఇచ్చే వారసత్వ ఉద్యోగాలు, పెర్మనెంట్ లొకేషన్ లో పని స్థలాల కేటాయింపు, ఐటిఐ క్వాలిఫైడ్ వారికి ప్రమోషన్ తదితర డిమాండ్లు అమలుకు నోచుకోలేదు. ఎన్నో విజ్ఞప్తులు, చర్చలు, లేఖలతో విసిగి పోయిన కాంట్రాక్టు కార్మికులు నాయకులు 22 ఆగస్ట్,2022 ఎన్‌టీపిసి రెండవగేట్ ముందు శాంతి యుతంగా నిరసనగా ర్యాలీకి కూర్చున్నారు. చర్చలు చేయాల్సిన ఎన్‌టీపిసి యాజమాన్యం, చర్చలు సంప్రదింపులు చేయకుండా, ఎన్‌టీపిసి యాజమాన్యం పక్షాన హెచ్ఆర్ ఆదేశాలతో, సిఐఎస్ఎఫ్ కమాండెంట్ ఆజ్ఞలతో ఎలాంటి హెచ్చరికలు లేకుండా విచ్చల విడిగా లాఠీ ఛార్జ్ చేసినారు సిఐఎస్ఎఫ్ పోలీసులు. ఈ దుర్మార్గపు లాఠీ ఛార్జ్ లో ఏఐటియు కాంట్రాక్టు కార్మిక సంఘము పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఇస్సంపల్లి రాజేందర్ తల పగిలి నాలుగు కుట్లు పడ్డాయి,,రాజయ్య, హాబీహుస్సేన్ తలలు పగిలి తీవ్ర గాయలైనాయి. జెఏసీ కాంట్రాక్టు నాయకులు కౌశిక్ హరి వీపులో చర్మం వాతలు పడేటట్టు కొట్టారు,50 మంది కాంట్రాక్టు కార్మికులను దారుణంగా కొట్టారు. కార్మికులు, నాయకులు తమ నిరసన తెలియజేస్తుంటే, పరిష్కరించాల్సిన ఎన్‌టీపిసి యాజమాన్యం కుట్రతో ,సిఐఎస్ఎఫ్ పోలీసుల ద్వారా అణిచివేయలని, ఉక్కుపాదంతో లాఠీ ఛార్జ్ చేయించింది..సంస్థ ఆస్తులు రక్షణగా ఉండాల్సిన సిఐఎస్ఎఫ్ పోలీసులను ఈ నిరసన కార్యక్రమాన్ని బలవంతంగా అణిచివేయాలని ఎన్‌టీపిసి యాజమాన్యం ప్రయోగించింది .ఈ రాజ్యాంగ విరుద్ధ, పాశవిక దాడిని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజా, పౌర హక్కుసంఘాలు తీవ్రంగా ఖండిస్తూ లాఠీఛార్జ్‌పై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జ్‌చే న్యాయవిచారణ జరిపించాలని...

ఎన్‌టీపిసి,కేంద్రప్రభుత్వ సంస్థ అయినందున, కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించి చిత్తశుద్ధితో స్పందించి, ఈ పారిశ్రామిక అశాంతి మూలకారణమైన కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని. ఎన్‌టీపిసి యాజమాన్యం, సిఐఎస్ఎఫ్‌పై కేంద్రప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. తీవ్రంగా తలలు పగిలి గాయపడ్డ ముగ్గురు కార్మిక నాయకులు, కార్మికులకు మెరుగైన వైద్యసహాయం అందించాలని... ఈ సమస్యల పరిష్కారం కొరకు అలాగే న్యాయవిచారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన భూమిక పోషించితూ, బీజేపీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని నిరసనలు చేశారు కాంట్రాక్టు కార్మికులు...

ఈ దుర్మార్గపు దాడికి, ఎన్టిపిసి అధికారి ఈడి కాంట్రాక్టు కార్మికుల మధ్యకు వచ్చి జరిగిన సంఘటనకు క్షమాపణ చెప్పి మూడు నెలల్లో కాంట్రాక్టు కార్మికులకు రావలసిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు పరుస్తానని స్థానిక ఎమ్మెల్యే ముందు ఎంపీ ముందు వాగ్దానం చేసి తిరిగి కార్మికులు అందర్నీ పనిలోకి వెళ్ళవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగినది ఆ రోజు నుండి ఈరోజు వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు కార్మికుల హక్కులు ఈరోజు వరకు అమలు కాలేదు మేనేజ్మెంట్ యొక్క మొండి వైఖరికి కాంట్రాక్టర్లు అలాగే సంఘాలు తోడై కాంట్రాక్టు కార్మికుల జీవితాలను చీకటిలోకి నెట్టు వేస్తున్నారు.

1985 నుండి 2009 వరకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మిక వర్గం కోసం పోరాటం చేసిన సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస)ఎన్‌టీపిసి కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ భద్రత కోసం పోరాడింది వారి పోరాటం వల్లనే ఇప్పుడు పొందుతున్న అనేక హక్కులు వాళ్లు సాధించి పెట్టిన అని చెప్పుకోక తప్పదు. సంస్థలో పనిచేస్తున్న నాయకుల పైన ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిర్బంధాలను ప్రకటించి ఎన్కౌంటర్ పేర్లతో చాలామంది కార్మిక నాయకులను చంపి వేసినారు. ఇన్ ఫార్మర్ నెట్వర్క్ ద్వారా ఆ సంస్థ యొక్క మనుగడ సాగడము చాలా కష్టదాయకంగా మారిపోయినది ఈ క్రమంలో ఈ ప్రాంతంలో అసంఘటిత సంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వాళ్ల హక్కులను సాధించడంలో ఏ నాయకత్వము సరైన ముందుకు రావడం లేదు ఎన్‌టీపిసి పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న మిగతా సంఘాలు కార్మికులను అడ్డు పెట్టుకొని వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం వాళ్ళ సంస్థ ఉనికి కోసం పాటుపడుతున్నారు తప్ప కార్మికుల హక్కుల కోసం మాత్రం కాదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి కేసీఆర్ మన నీళ్లు మనవే మన ఉద్యోగాలు మనవే కాంట్రాక్టు పద్ధతులను రద్దుచేసి వాటి స్థానంలో కొత్త పద్ధతిలో కార్మికులను తీసుకొని శాశ్వత ఉద్యోగం లాగా పరిష్కారం చేస్తూ కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటు వంటి విధంగా జీతభత్యాలు పెంచుతూ మంచి భవిష్యత్తును చూయిస్తానని ఎన్నో తప్పుడు ప్రమాణాలు చేసి ఈరోజు కార్మికుల జీవితాలే నాశనం చేసిన టువంటి ఒక వ్యక్తి మన తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి అయిప్పటికీ అటు కేంద్రము ఇటు రాష్ట్రము 14 సంవత్సరాల నుండి కనీస వేతన సవరణ చేయకుండా కార్పొరేట్ సంస్థల కొమ్ము కాస్తు 44 చట్టాలను నాలుగు చట్టాలుగా మార్చి కార్మికులనుకు నల్ల చట్టాలను ఉపయోగించి వాళ్లను ఇంకా అణిచివేస్తున్నారు తప్ప కనీస వేతన సవరణ చేయడం లేదు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే ఆర్ఎఫ్‌సిఎల్ ప్లాంట్‌లో శ్వాసగా ఉద్యోగాల కోసం ఒక్కొక్క కార్మికుని దగ్గర 14 లక్షలు వసూలు చేసి మొత్తం 47 కోట్ల రూపాయలు దండుకున్నటువంటి ఒక వ్యక్తి అప్పుడున్నటువంటి స్థానిక ఎమ్మెల్యే ఆ ఉద్యోగమే ఒక నియమాలలో అనేక అవకతవకలు జరిగి కొంతమంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవడం వలన ఈ యొక్క చీకటి ఒప్పందాలు బట్టబయలు అయినాయి అయినా కూడా ఇప్పటి వరకు ఆర్ఎఫ్‌సిఎల్‌లో నష్టపోయిన కార్మికులకు ప్రభుత్వం తరఫున గాని ప్రభుత్వ యంత్రాంగం తరఫున గాని న్యాయం జరగలేదు ఇంకా ఆ కార్మికులు న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారు.అదే పద్ధతిలో ఎన్టిపిసి పవర్ ప్లాంట్ లో కూడా ఆర్ఎఫ్సిలో పనిచేసిన ఒక కాంట్రాక్టర్ ఎన్టిపిసి లో కార్మికులను పెట్టించుకుంటూ కోటి రూపాయల దాకా దండుకున్నాడు ఎన్ని పత్రికల్లో వార్తలు వచ్చిన ఎంతమంది ఎన్నో రకాల మీడియా ద్వారా చెప్పిన కూడా ఈ ప్రాంతంలో ఉన్న నాయకులు కాంట్రాక్టర్లు నిరుద్యోగులను అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయలు ఇప్పటివరకు సంపాదించినారే తప్ప ప్రజల కోసం పనులు చేసింది మాత్రమే ఏమీ లేదు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వము పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రామగుండం పరిశ్రమకు ప్రాంతంలో ఎన్టిపిసి లాంటి పవర్ ప్లాంట్‌లో పనిచేసే కార్మికులకు ఇప్పుడైనా న్యాయం జరుగు తుందని కోటి ఆశలు పెట్టుకుని ఇప్పుడున్న ఎమ్మెల్యేను గెలిపిం చిన సమస్య మాత్రము అక్కడనే ఉన్నది స్టేజీల పైన వాగ్దానాలు చేయడం తప్ప ఆచరణలో కార్మికులకు ఉపయోగపడే విధంగా ఎక్కడ ఎలాంటి పనులు జరగడం లేదు ఈ మధ్యకాలంలో హైకోర్టు కనీస వేతన సవరణను అమలు చేసి తక్షణమే అమలు పరచాలని జీవోలను విడుదల చేసి కార్మికులందరికీ ఆదుకోవా లని సూచించిన కూడా ప్రభుత్వం దగ్గర ఇప్పటివరకు చలనం అన్నది కనిపించడం లేదు.

ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యేతో అలాగే స్థానికే ఎంపీతో ఇప్పుడు ఉన్న ఆయా సంఘాలతో కార్మికులందరూ కలిసి మాట్లాడిన కూడా మేనేజ్మెంట్ దాటవేసే ధోరణితోనే మెదులు తున్నది తప్ప కార్మికుని యొక్క జీవితం గురించి ఆలోచించే పరిస్థితుల్లో లేదు ఎన్టిపిసిలో పనిచేస్తున్న కార్మికుల యొక్క జీవితము నిరాశతో కూడుకపోవుతున్నది. ఎన్‌టిపిసి సమస్య కోసం ఎంతోమంది కాంట్రాక్టు కార్మికులు వల్ల అమూల్యమైన ప్రాణాలు త్యాగం చేసినారు ఆ త్యాగాల ఫలితమే ఈ యొక్క పవర్ ప్లాంట్ జాతీయస్థాయిలో అవార్డులు రివార్డులు తీసుకోవడం జరిగినది కానీ ఈ విషయంలో ప్రభుత్వాలు కానీ ఎన్టిపిసి యజమాన్యం గాని కాంట్రాక్టు కార్మికులను చిన్న చూపుకునే చూస్తున్నది తప్ప వాళ్ల త్యాగాల విలువను మాత్రం గుర్తించడం లేదు ఈ ప్రాంత ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఎన్టిపిసి యజమాన్యంతో మాట్లాడి 60 సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగించకుండా వెంటనే ఈ విషయం పైన తగిన చర్యలు తీసుకొని కార్మికుల యొక్క జీవితాలను కాపాడవలసిందిగా ఎన్‌టీపిసి కాంట్రాక్టు కార్మికులు ముక్తకంఠంతో కోరుతున్నరు ...

బాలసాని రాజయ్య
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పెద్దపల్లి
9441970025

కనిపించేవి

వినిపించేవే కాదు
కనిపించని వినిపించని
వాటిని తన
హృదయంతో చూడగలడు
ఒక లక్ష్యం కోసం కలంతో
సమాజ
క్షేత్రంలో
ప్రజా పక్షమే అతని
నైజాం
భయం లేదు భావన తప్ప
అక్షరాలు పిరంగులుగా
అక్రమాలపై పేల్చగలడు
హృదయ తన్మయత్వం లో
తనకు తానే సాటి
అచ్చు అయిన కవిత చూసి
జీవితం లో ఏదో పొందిన అనుభూతి
ఎండల్లో వాన
వానలో ఎండ
ఎడారి లో మంచు
గుండెలను పిండి చేయగలడు
హాస్యం తో అయుష్షు పోయాగలడు
దేశ నిర్మాణం లో అయిన పునాదీ
సృజనలో మేటి
మాటలో వాగ్ధాటి
ఆయన కులం అక్షారం
ఆయన ప్రాణం మానవత్వం
సమసమాజమే హితం
కొందరి దృష్టి లో అది పిచ్చి
కానీ అతనికి అంతరనుభూతి
కవి కలం తో వికాసం కోసం
ఆరాట పడే హృదిఅగ్గిపు ల్ల నుంచిఆకాశం
వరకు
గల్లీ నుంచి విశ్వం వరకు
రాజులు రాళ్లలో
నిజమైన కవి
ప్రజా నాలుకల్లో
నిజమైన కవికి
అక్షరమే నేస్తాలు
ప్రశ్నించుటే
ఆయుధాలు
ఉమాశేషారావు వైద్య
9440408080
(ప్రపంచ కవిత దినోత్సవం సందర్భంగా)

పీఎం మోడీ గత జన్మలో శివాజీ అట

అత్యంత మంచితనం ఉన్న మంచి మనిషిని దేవుడులాంటి మనిషి అంటారు కొందరు. అలా కొనియాడుతూన్న మాత్రాన ,అంతమాత్రాన ఆ మనిషి దేవుడైపోడు, అలాగే మహానుభావుల విషయానికొచ్చినప్పుడు ఆయన అలా పనిచేస్తున్నాడని సేవ చేస్తున్నాడని పేర్కొంటారు. కానీ అతన్ని అప్పటి మహానుభావుడి పూర్వజన్మ అని పేర్కొనరు. కానీ ఇక్కడ కొందరి తిక్క ముదురుతున్నది. వారు ఏం మాట్లాడుతన్నారో వారికే తెలియదు!మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత జన్మలో చత్రపతి శివాజీ మహారాజ్ అట,బిజెపికి చెందిన ఒరిస్సా ఎంపీ ప్రదీప్ పురోహిత్ మొన్న పార్లమెంట్లో పేర్కొంటారు.

మహిళా మంత్రి దేవుడి అవతారం అంటారు

గతంలో ఒక రాష్ట్ర బిజెపి మహిళా మంత్రి పీఎం మోడీ దేవుడి అవతారంగా వర్ణిస్తుంది. గత పార్లమెంట్ ఎన్నికలలో స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తనది బయాలజీ కల్ పుట్టుక కాదని తనని సేవ చేయడానికి ఈశ్వరుడు పంపాడని, ఒక్కోసారి అనిపిస్తుందని పేర్కొన్నారు.

'ఆజ్ కే శివాజీ నరేందర్ మోడీ' పుస్తకం.

జై భగవాన్ గోయల్ అనే బిజెపి నేత 2020లో ఆజ్కే శివాజీ నరేంద్ర మోడీ అనే పుస్తకమే రాసేశారు. ఈ పుస్తకాన్ని బిజెపి నాయకులు ఢిల్లీలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా విడుదల కూడా చేశారు. అయితే మహారాష్ట్రలో ఈ విషయంపై పెద్ద వివాదం చెలిరేగింది. బిజెపికి చెందిన ఇద్దరు శాసనసభ్యులు కూడా మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ,ఇతర రాజకీయ పార్టీలు కూడా వ్యతిరేకించడంతో ఆ పుస్తకంతో తమకు సంబంధం లేదని బిజెపి నాయకులు ప్రకటించారు. ఆ పుస్తకాన్ని వెనక్కి తీసుకోవాలని బ్యాన్ చేయాలని కూడా అప్పుడు డిమాండ్ చేయడం జరిగింది. ఇదిలా ఉండగా బిజెపి అధికార ప్రతినిధి సందీప్ పాత్ర పిఎం నరేంద్ర మోడీని జగన్నాధుని తో పోల్చడం కాదు ఆయనే మోడీ భక్తుడని పేర్కొనడం జరిగింది. ఆ తర్వాత పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం కావడంతో సందీప్ పాత్ర సందీప్ పాత్ర క్షమాపణ చెప్పుకోవడం జరిగింది.

గడ్డం పెంచి రవీంద్రనాథ్ టాగోర్ లా.

బెంగాల్లో ఎన్నికల సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ లాగా నరేంద్ర మోడీ గడ్డం పెంచి అదే స్టైల్ లో మెడలో ఒక మఫ్లర్ ను వేసుకుని తిరగడం మనం చూశాం. అయితే ఆయన ప్రజల ముందు అక్కడ రవీంద్రనాథ్ ఠాగూర్‌గా ప్రచారం చేసుకోవాలని చూస్తున్నారని, తద్వారా ఓట్లను దండుకునే సెంటిమెంట్తో ముందుకు పోతున్నారనే విమర్శలు వచ్చాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ మాట్లాడుతూ వేషం మార్చడంతో, గడ్డం పెంచుకోవడం తో రవీంద్రనాథ్ ఠాగూర్ కాబోరని, జనం శాంటా క్లాస్ అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు.అప్పుడు అంతామమతా బెనర్జీ ని హేళన చేస్తూ ఇక నీ పని అయిపోయింది,అనే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ మాటల్తో ప్రచారం చేశారు. ఆమెను బర్ముడా తోడుక్కోవాలని కూడా కొందరు బిజెపి నేతలు అవహేళన చేశారు. ఆ టైంలో ప్రమాదానికి గురై మమత బెనర్జీ వీల్ చైర్ పైననే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయం విధితమే. ఈ సందర్భంగా ఆమెను బిజెపి నాయకులు తమ ఇష్టం వచ్చినట్లు హేళన చేస్తూ మాట్లాడడం చూసాం. రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఒక పెద్ద ఫ్లెక్సీలో పిఎం నరేంద్ర మోడీని చాలా ఎత్తు పెద్దగా చూపిస్తూ, రాముడుని చిన్నపిల్లాడిలా చూపుతూ అతని వేలు పట్టుకొని మోడీ ఆయనను తీసుకెళ్తున్నట్లు దృశ్యాలను చూసాము.

బాబాల , స్వాముల కు కొదువలేదు.

బాబాలు స్వాములు తమకు తాము భగవానులుగా



చెప్పుకోవడం పేర్లు పెట్టుకోవడం చూసాము. చూస్తున్నాము గత పదిహేనుల నుంచి అయితే ఇలాంటి వారి సంఖ్య భారీగా పెరిగింది. దొంగ బాబాలు రేపిస్టు బాబాలు హంతకులుగా మారిన బాబాలు ఎలా జైలు శిక్షలు కూడా పడి బయటకు పేరోల్ మీద వచ్చి బిజెపికి ఎన్నికల సందర్భంలో మద్దతు ఇస్తున్న ఇచ్చిన, పరిస్థితిని చూస్తున్నాము. గతంలో బిజెపిలో స్వాములు బాబాలు ఉండేవారు మద్దతు ఇచ్చేవారు కానీ ఇప్పుడు అంతా ప్రతి ఒక్కటి రాజకీయం చేసి పడేశారు.

అవతార పురుషుడు ముచ్చట గతంలో లేదు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీని అవతార పురుషుడు భగవాన్ లేదా చత్రపతి శివాజీ మహారాజ్ తోని పోల్చడం ఇవన్నీ బిజెపిలో గతంలో ఉండకపోయేవి.

మొత్తం రాజకీయ కోణమే

మాజీ పీఎం దివంగత అటల్ బిహారీ వాజ్పేయి లాంటివారు ఉన్న బిజెపిలో ఇప్పుడు ప్రతిదీ రాజకీయ కోణం తో చూడడమే అయిపోయింది. ప్రతి దాంట్లోనూ రాజకీయ ప్రయోజనం వెతకడం మొదలైపోయింది జనం సెంటిమెంట్లను ఏ విధంగా కోట్ల రూపంలో సొమ్ము చేసుకోవాలి ఎలా ప్రభుత్వం లోకి రావాలి ఉన్నా అధికారంలో ఎలా కాపాడుకోవాలి అనే ధ్యాసే కనిపిస్తుంది. 1965లో సత్యజిత్ రే కు సంబంధించిన విరంచి (ది హోలీ మ్యాన్)అనే సినిమా ఒకటి వచ్చింది. అందులో నేనే భూతం ,నేనే దేవుడు అంతా నేనే అనే కాన్సెప్ట్ తో ఇలా జనాన్ని మోసం చేస్తాడు. ఒక సాధువు.ఎలా తన పబ్బమ్ గడుపుకుంటారు. సాదువుల మోసాల మీద అప్పుడే చిత్రం వచ్చింది. ఇప్పటి పరిస్థితికి అప్పటి ఆ విరంచి సినిమా తప్పకుండా చూడాల్సిన పరిస్థితి ఉంది. బెంగాలీ చిత్రం ఇది. ఏది ఏమైనా రోజురోజుకు బిజెపిలో ప్రధానమంత్రిని అవతార పురుషుడు అని పేర్కొని ప్రొజెక్టు చేసే నాయకుల పోటీ పెరిగింది. ఇది ఎక్కడి రోగము ఈ రోగం ఎందుకోసమో? అంతుచిక్కని విషయం!.అందుకే ఒక్కసారి ఆ సత్యజిత్ రే లాంటి ప్రముఖ డైరెక్టర్లు నిర్మించిన విరంచి(ది హోలీ మ్యాన్)చిత్రాన్ని చూడాలి. అవకాశం ఉంటే చూద్దాం! చాలా చిన్న గంట లోపు సినిమా ఇది.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

పవన్ కల్యాణ్‌కు నిలకడైన రాజకీయ దృక్పథం లేదు

సినీ గ్లామర్ ఎంతకాలం?

పవన్ కల్యాణ్ జనసేన పార్టీ స్థాపన నుండి ఇప్పటి వరకు ఒక స్పష్టమైన రాజకీయ దృక్పథం లేకుండా సాగుతోంది. స్పష్టమైన సిద్ధాంత పునాదులు లేని ఈ పార్టీ, రాజకీయంగా స్థిరతను సాధించడంలో విఫలమైంది. చిరంజీవి ప్రారంభించిన ప్రజా రాజ్యం పార్టీ 2009 ఎన్నికల్లో విఫలమై, చివరకు కాంగ్రెస్‌లో విలీనమైంది. అయితే, ఆ తరువాత జనసేన పార్టీ జన్మించింది. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో కోస్తా ఆంధ్రాలో కాపు సామాజిక వర్గంలో పెరిగిన అసంతృప్తి జనసేనకు పునాదిగా మారింది. కానీ 2014 ఎన్నికల్లో పార్టీ పోటీ చేయడానికి ధైర్యం లేక, టీడీపీ-బీజేపీ కూటమికి మద్దతుగా నిలిచింది. దీనివల్ల టీడీపీ కాపు ఓట్లను సమీకరించి గెలుపొందగలిగింది. 2019లో పార్టీ స్వతంత్రంగా పోటీ చేసి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

2024 ఎన్నికల నాటికి పరిస్థితులు మారాయి. జనసేన తిరిగి టీడీపీ, బీజేపీతో చేతులు కలిపి కాపు ప్రభావిత ప్రాంతాల్లో విజయాలు సాధించింది. 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లో గెలిచిన ఈ పార్టీ, ప్రభుత్వం లో చేరి ఉప ముఖ్యమంత్రి స్థానం, రెండు మంత్రిపదవులు, వివిధ కుల కార్పొరేషన్ల ఛైర్మన్ పదవులను పొందింది. అయితే, 2025 మార్చి 14న జరిగిన పార్టీ వార్షికోత్సవం ఈ పార్టీ లోతైన సమస్యలను బహిర్గతం చేసింది. ఇంట్రోస్పెక్షన్ కోసం ఉపయోగపడాల్సిన ఈ సభ, అధినేతను పొగిడే వేదికగా మారిపోయింది. పవన్ కల్యాణ్ ప్రసంగంలో దాశరథి, గుంటూరు శేషేంద్ర శర్మ, గద్దర్ వంటి కవులు, విప్లవకారులపై వ్యాఖ్యలు ఉన్నప్పటికీ, పార్టీ భవిష్యత్ లక్ష్యాల గురించి, సామాజిక న్యాయం, కుల గణాంకాలు, ఎన్నికల హద్దుల పునర్విభజన వంటి ప్రస్తుత రాజకీయ సమస్యలపై స్పష్టత లేకపోవడం గమనార్హం.

పార్టీ ఆవిర్భావ సమయంలో ప్రతిపాదించిన ఏడు సిద్ధాంతాలలో స్థానిక పరిపాలన వికేంద్రీకరణ అంశం లేకపోవడం రాజకీయ అవగాహన లోపాన్ని సూచిస్తుంది. గ్రామ, పట్టణ పరిపాలన బలోపేతానికి స్పష్టమైన విధానం అవసరం. అంతర్జాతీయ గుర్తింపు కోసం గ్రామస్థాయిలో మీటింగులు పెట్టడం కన్నా, గట్టిపాటి విధానాలను రూపొందించి అమలు చేయడం అవసరం.వ్యక్తిగత ప్రధాన్యతను మాత్రమే నమ్మే పార్టీలు రాజకీయంగా దీర్ఘకాలం నిలబడలేవు. జనసేన ఓ ప్రామాణిక ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలంటే, సమగ్ర సిద్ధాంత దృక్పథాన్ని ఏర్పరచుకోవాలి. మతసౌహార్దం, సామాజిక న్యాయం, ప్రాదేశిక అసమానతలను అధిగమించే విధానాలను స్పష్టంగా ప్రకటించాలి. లేనిపక్షంలో, ప్రజా రాజ్యం పార్టీలా జనసేన కూడా రాజకీయంగా చెరిపిపెట్టబడే ప్రమాదం ఉంది.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

సాటివానికి సాయం చేయడమే లక్ష్యంగా!

ఆయనకు 70 సంవత్సరాలు వయసు. పేరు గూడూరి యాదిరెడ్డి. సింగరేణిలో 40 సంవత్సరాలు ఉద్యోగం చేశాడు.ఎన్నో కష్టాలు నష్టాలు అనుభవించిన, జీవితం ఆయనది!మైనింగ్ సర్దారుగా బొగ్గు బాయిలో దిగేవాడు. ఒక సూపర్వైజర్ గా గనిలో మంచి పేరుని సంపాదించాడు. పదవి విరమణ గావించి పది ఏండ్లు అయింది. కమ్యూనిస్టు పార్టీలో ఏఐటీయూసీలో ముఖ్య కార్యకర్తగా నాయకుడిగా చాలా కాలం పని చేశాడు.కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే గుణం మాత్రమే కాదు,సాటివానికి సాయం చేయడమే లక్ష్యంగా ఆయన నేటికీ కొనసాగు తున్నాడు. కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలలో చురుకుగా ఉండడం వల్ల ఎన్నో కేసులలో ఇరుక్కుని జైలు జీవితం కూడా అనుభవించాడు. ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నాడు. ధర్నాలు, ర్యాలీలు పోరాటాలు, ఉద్యమాలు ఆయన జీవితంలో ముడిపడి ఉన్నాయి. ఎందరో మిత్రులు ఆయనకు ఈ నేపథ్యంలో కలిగారు. సింగరేణిలో ఉద్యోగం చేస్తూనే ప్రజా సమస్యలపై స్పందించేవాడు ఫుట్బాల్ తదితర క్రీడల్లో రాణించిన యాదిరెడ్డి పలు పోటీలలో సింగరేణి కి కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టాడు. రిటైర్మెంట్ జీవితంలోనూ ఆయన బొగ్గు గనులతో తనకున్న పేగు బంధాన్ని మరువ లేదు. పెళ్లయిన, పబ్బం అయినా, ఏ చిన్న కార్యక్రమంలో అయినా సింగరే ణి ప్రాంతంలో ఆయన వాలి పోతాడు. అక్కడ తన అవసరం నిమిత్తం తనకు అప్పజెప్పిన కార్యక్రమాన్ని పనిని ఎంతో చిత్తశుద్ధితో నిర్వహిస్తాడు. ఒకప్పుడు సింగరేణిలోని శ్రీరాంపూర్ ఏరియాలో అధికారులకు కార్మికులకు తలలో నాలిక గాయాదిరెడ్డి ఉండేవాడు, క్రీడాకారుడు కావడం వల్ల ఆయనకు అక్కడ కోఆర్డినేటర్ బాధ్యతలు సింగరేణి కంపెనీ అప్పజెప్పింది. ప్రగతి స్టేడియం లో జరిగే ప్రతి కార్యక్రమంలో యాదిరెడ్డి పాత్ర కీలకం గా ఉండేది. ఆర్కే సెవెన్ గనిలో ఇటీవల అక్కడ గని వార్షికోత్సవం ను తాను పదవి విరమణ గావించినప్పటికీ అక్కడ మాజీ అధికారులను, మాజీ సూపర్వైజర్లను మాజీ కార్మికులను పిలిచి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించా డు. ప్రస్తుతం ఆయన కరీంనగర్లో ఉంటున్నప్పటికీ కరీంనగర్లో కూడా తన సేవా కార్యక్రమాలను ఇతర సంఘాలతో ,ఇతర మిత్రులతో కలిసి రెగ్యులర్గా నిర్వహిస్తూ ఉంటారు సింగరేణి కాలరీ నుంచి ఎవరైనా కార్మికులు, కరీంనగర్కు వచ్చారంటే ఏ పని మీద వచ్చిన ఆసుపత్రి పని మీద వ

అంగన్‌వాడీ పిల్లలను కంటికిరెప్పలా కాపాడాలి

- బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు
- అనాథ ఆశ్రమాలను తనిఖీ చేయాలి
- రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ దివ్యాంగులు
- వయోవృద్ధుల శాఖ ప్రధాన కార్యదర్శి అనిత రామ్ చంద్రన్

వికారాబాద్ బ్యూరో, మార్చి 20 (జనం సాక్షి) : అంగన్వాడి పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగ, వయోవృద్ధుల శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల అంగవైకల్యం, తదితర అంశాలపై సిడిపిఓ లు, సూపర్ వైజర్లు, సఖీ, ఐసిపిఎస్ అధికారులు, సిబ్బందితో ప్రధాన కార్యదర్శి సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అంగన్వాడి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. పిల్లలను వారి యొక్క తల్లిదండ్రులతో మాత్రమే పంపించాలని, కుటుంబ సభ్యులు కాని వారితో పిల్లలను పంపించకూడదని ఆమె సూచించారు. పిల్లల జీవితాలను మెరుగు పర్చేందుకు బృహత్తర కార్యక్రమాన్ని తీసుకొని శారీరక వైకల్యం, ఫిట్స్, ఉబ్బసం, ఆకస్మిక కదలికలు, స్పృహ తప్పడం, వినికిడి సమస్య, కారణం లేకుండా శిశువు ఏడ్వడం, మానసిక సమస్య తదితర సమస్యలను గుర్తించి అవసరమైన చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సామ్, మామ్ పిల్లలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై వుందని ఆమె తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ, బాల్య వివాహాలపై సమాజంలో అవగాహన కల్పించాలని ఆమె అధికారులు సూచించారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న అనాథాశ్రమాలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆమె తెలిపారు. పిల్లలు మంచి అలవాటులపై అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీలో మెరుగైన సౌకర్యాల కోసం టాయిలెట్లు, త్రాగునీరు, విద్యుత్ కు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించినట్లయితే పరిష్కారిస్తామని ఆమె తెలిపారు. ముందుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలో అంగన్వాడి కేంద్రాల్లోని వివిధ సమస్యలతో బాధపడే 140 మంది పిల్లల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. గ్రామాల్లో గృహాలను సందర్శించి వారం రోజుల్లో అనారోగ్యంతో కూడిన పిల్లల వివరాలను సేకరించి శస్త్ర చికిత్సల కోసం కృషి చేయాలని వైద్యాధికారులకు సూచించారు. 6 సంవత్సరాల లోపు పిల్లల పెరుగుదల ఎదుగుదలకు అధికారులు కృషి చేయాలని ఆమె తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ శాఖ డైరెక్టర్ శైలజ, ఆర్డీడి మోతి, రాష్ట్ర సిడీపీఓ అరుణ, డిపీవో జయసుద, మానసిక వైద్యులు డాక్టర్ శ్రవణ్ రెడ్డి, రుషికేశ్ లు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్రబడ్జెట్‌లో అన్ని రంగాలకు నిధులు
- ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 20 (జనం సాక్షి) : రాష్ట్రంలో అణగారిన వర్గాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు 42%రిజర్వేషన్లు కల్పించడం అదేవిధంగా యస్సి వర్గీకరణ చేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందడంతో గురువారం నారాయణపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిని శాలువా, పూలమాలలాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడుతూ బిసి లకు 42% రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం పెద్ద సాహసోపేతా నిర్ణయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ"కిస్ కీ కితిని అబాది – ఉతిని హిస్సేదారి(దేశంలో ఎవరుఎంత ఉన్నారో వారికి అంత భాగస్వామ్యం")అనే నినాదంతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేయడం జరిగిందని, అప్పుడు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అధిక శాతంఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు.గత ఎన్నో సంవత్సరాలుగా బిసి రిజర్వేషన్ల కోసం,ఎస్సీ వర్గీకరణ కోసం అణగారిన వర్గాలు కొట్లాడిన ఫలితం లేకుండా పోయిందన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో, ఉద్యోగ నోటిఫికేషన్ లో లబ్ధి చేకూరే విధంగా రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు. మన జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామన్నారు. రిజర్వేషన్లపై గ్రామ గ్రామానా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని రంగాలతో పాటు, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. బడ్జెట్లో ముఖ్యంగా మహిళా సంక్షేమం కోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించడం పట్ల మహిళా ఎమ్మెల్యే గా సంతోషం వ్యక్తం చేస్తున్నన్నారు. రైతు సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 195 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, వివిధ మండలాల అధ్యక్షులు రవీందర్,నరహరి, బాల్ రెడ్డి,కోట్ల రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్,విద్యాసాగర్ గౌడ్,ఆర్టిఏ డైరెక్టర్ రాజేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి,వివిధ కుల సంఘాల నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్, గందే చంద్రకాంత్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్, మాజీ కౌన్సిలర్ మహేష్,అమీరుద్దీన్ బోయ శరణప్ప,వెంకు గౌడ్,మహమూద్ ఖురేషి,యూసఫ్ తాజ్, డా.సాయిబాబు,అనిలకుర్వ మనోజ్,చిన్నయ్య యాదవ్,పవన్, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో హాస్టల్ వార్డెన్‌గా విజయం సాధించిన సునీత

గద్వాల్ రూరల్, మార్చి 20 (జనంసాక్షి) : ఐజ మండలంలోని టీజీపీఎస్సీ విడుదల చేసిన హాస్టల్ వార్డెన్ గా ఎంపికైన జి సునీత తండ్రి దేవన్న.మా అమ్మానాన్నల ఆశయాలు నెరవేర్చడానికి ఎంతో కృషి పట్టుదలతో విజయం సాధించానని ఈ విజయానికి నా కుటుంబ సభ్యులు కారణమని తెలిపారు.ఉద్యోగం పొందిన సునీతను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమలేష్ ,జనరల్ సెక్రటరీ కొమ్మరాయుడు,జయన్న,అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రభాకర్,వైస్ ప్రెసిడెంట్ గణేష్,ఐజ మండల అధ్యక్షులు మహేష్ నాయుడు,వివిధ మండలాల అధ్యక్షులు, ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

అలియాబాద్ మున్సిపాలిటీలోనే పొన్నాల గ్రామం

శామీర్‌పేట్, మార్చి 20 (జనం సాక్షి) : పొన్నాల గ్రామం మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో విలీనం అవుతుందని కొన్ని వార్తల నేపథ్యంలో గురువారం రోజు పొన్నాల గ్రామ నాయకులు మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌ని కలిసి మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..పొన్నాల గ్రామం అలియాబాద్ మున్సిపాలిటీ లోనే ఉంటుందని దీనిలో ఎటు వంటి అపోహలు లేవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి లెటర్‌ని చూపించి కచ్చితంగా పొన్నల గ్రామం అలియాబాద్ మున్సి పాలిటీలోనే విలీనం అవుతుందని గట్టిగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్,మాజీ సర్పంచ్ సుకన్య సత్యనారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మ్యాదబోయిన రమేష్, రఘురెడ్డి, శ్రీధర్ రెడ్డి అనంతరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్ అభివృద్ధికి బడ్జెట్‌లో పెద్దపీట వేయడం హర్షణీయం

- నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప

ఖైరతాబాద్, మార్చి 20 (జనం సాక్షి) : పేదల కార్పొరేట్ ఆస్పత్రిగా పేరున్న నిమ్స్ ఆస్పత్రి అభి వృద్ధిలో ప్రభుత్వ భాగస్వామ్యం ఎంతో ఉందని ఆస్పత్రి డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప అన్నారు. శాసనసభలో ప్రవేశ పెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో ఆస్పత్రికి ప్రాధన్యత ఇవ్వడంపై సంతోషం వ్య క్తం చేశారు. ఆస్పత్రి అందిస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా నిమ్స్ కు 402.73 కోట్లు కేటాయించినందుకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యులు, ఉద్యోగులు శక్తివంచన లేకుండా నిరంతరం శ్రమి స్తున్నారు. కార్పొరేట్ ఆస్పత్రులకు భిన్నంగా ఎప్ప టికప్పుడు ఆధునిక పరికరాలను కొనుగోలు చేస్తూ సేవల్ని విస్తరించడంతో పాటు వేగంగా వైద్యం అం దేలా చేస్తున్నామన్నారు. ఆస్పత్రి ఛైర్మన్ గా వ్యవ హరిస్తున్న ముఖ్యమంత్రి, వైస్ ప్రెసిడెంట్ గా వ్యవ హరిస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కూడా ఆస్పత్రి అభివృద్ధి కోసం ప్ర త్యేక చొరవ చూపుతున్నారని, ముందు ముందు ఆస్పత్రి సేవలు మరింత మంది పేదలకు అందిం చేందుకు ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు డైరెక్టర్ పేర్కొన్నారు.

అనాజ్‌పూర్ రైతుల నిరసన

- పట్టా పాస్‌బుక్కుల కోసం పోరాటం
- ఎర్రటి ఎండను సైతం లెక్కచేయని రైతులు

అబ్దుల్లాపూర్మెట్, మార్చి 20 (జనం సాక్షి) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని అనాజ్‌పూర్ గ్రామ రైతులు తమ హక్కుల కోసం నిరసన చేపట్టారు. పట్టా పాస్‌బుకులు ఇవ్వాలని గ్రామపంచాయతీ ఎదుట ఎర్రటి ఎండలో కూర్చుని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ గ్రామసభలో 125 మంది రైతులకు పట్టా పాస్‌బుక్కులు ఇవ్వాలని తీర్మానం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ, రైతులకు వెంటనే పట్టా పాస్‌బుకులు ఇవ్వాలని, లేనిపక్షంలో మరింత ఉధృతంగా పోరాటం కొనసాగించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పట్టా పాస్‌బుకులు లభించేవరకు గ్రామానికి ఏ రాజకీయ నాయకుడైనా, అధికారులైనా రావొద్దని రైతులు స్పష్టం చేశారు. రైతుల సమర్థనకు గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలని, పట్టా పాస్‌బుకులు అందించేందుకు సహాయ సహకారాలు అందించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బిక్షపతి గౌడ్, వర్కాల బాలరాజ్, ముత్యాలు, రాములు, ఎస్. వెంకటేష్, బాలరాజ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 20 (జనం సాక్షి) : ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం ఉంచి ఆసు పత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలం దించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం దామరగిద్ధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. మందుల నిల్వ రిజిస్టర్, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సకా లంలో హాజరై రోగులకు సేవ లు అందించాలని ఆదేశించా రు. అసత్రిలో నిల్వ ఉంచిన మందులను, వ్యాక్సిన్లను ఆమె పరిశీలించారు.ఆస్ప త్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అంది వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఇటీవలే కుటుంబ తగాదాల వల్ల చెవికి గాయమై చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన దామర గిద్ద మండల కేంద్రానికి చెందిన వివాహితతో కలెక్టర్ మాట్లాడారు.నిబంధనల ప్రకారం బాధితురాలికి తగిన న్యాయం, సాయం చేయాలని అక్కడే ఉన్న సఖీ కేంద్ర నిర్వాహకురాలు క్రాంతి రేఖకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, తహసిల్దార్ జలీల్, ఎంపీడీవో సాయి లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వండి

ఖిల్లా ఘనపురం, మార్చి 20 (జనం సాక్షి) : ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పరిశుద్ధ కార్మికులుగా పంచేస్తున్న వారికి పెండింగ్ లో ఉన్న ఐదు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని గురువారం స్థానిక ఎంపిడిఓ వెంకట చారీని తనా కార్యాలయం లో కార్మికులు అందరు కలసి వినతి పత్రం ద్వారం తెలపడం జరిగింది. అనంతరం అక్యారీ వెంకటేష్ మాట్లాడుతూ గత ఐదు నెలలుగా నెలవారి జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారింది అని తెలంగాణ ప్రభుత్వం మా బాధలు పట్టించుకోవడం లేదని రోజు రోజుకు ఆర్థిక ఇబ్బందులు అధికం అవుతున్నయి అని అన్నారు ఈ నెల 21 నా చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొంటున్నామని ప్రభుత్వం స్పందించకుంటే బిక్షాటన ఒక్కటే మాకు దుక్కు అని అన్నారు. సంబంధిత అధికారులు పెద్దలు స్పందించి మాకు జీతాలు వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో వెంకటేష్, శేఖర్, నాగన్న, శ్రీనివాసులు, రాములు, వివిధ గ్రామాల పరి శుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

యువకులు స్వయం ఉపాధిలో రాణించాలి

మల్కాజిగిరి, మార్చి 20 (జనంసాక్షి) : యువకులు స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపారాలలో రాణించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బండ చెరువు సాయిబాబా టెంపుల్ ఎదురుగా టిపిసి గల్లి ధాబాను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీంతో స్వయం ఉపాధి కోసం 50 వేల నుండి 5 లక్షల వరకు సబ్సిడీ లోన్ అందిస్తూ నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహిస్తుందని,ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,నిర్వాహకులు దినేష్ రెడ్డి ,మహేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి, కందడి అంజి రెడ్డి నాయకులు బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్,వినోద్ యాదవ్, సంపత్ గౌడ్,ఉమేష్ సింగ్,రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆగమయ్య, రామచందర్, బాబు, సత్యనారాయణ, ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో నకిలీ పత్తి విత్తనాల సరఫరా గుట్టురట్టు

- రూ.98.75 లక్షల విలువ చేసే 3750 కిలోల నకిలీ
- పత్తి విత్తనాలు, మొబైల్ ఫోన్, గూడ్స్ వాహనం స్వాధీనం
- విలేకరుల సమావేశంలో సైబరాబాద్ మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి

శామీర్‌పేట, మార్చి 20 (జనం సాక్షి) : నకిలీ పత్తి విత్తనాలను తరలిస్తున్న వ్యక్తిని, డీసీఎంను మేడ్చల్ ఎస్ఓటి, శామీర్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురు వారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్లో సైబరాబాద్ మేడ్చల్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బుధవారం శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి, మేడ్చల్ ఎస్ఓటి, శామీర్‌పేట పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నెంబర్ 7 వద్ద తూంకుంట వైపు వెళుతున్న డీసీఎం వాహనాన్ని బ్రిడ్జి కింద అడ్డగించి నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. మంచిర్యాలకు చెందిన సొల్లు సురేష్ నరేష్ తో కిరాయికి మాట్లాడుకొని కర్ణాటకలోని కుస్తగి వద్ద రామయ్య అనే వ్యక్తి నుండి నిషేధిత పత్తి విత్తనాలను డీసీఎం వాహనంలో లోడ్ చేసుకొని మంచిర్యాలకు తరలిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 98.75 లక్షల విలువ చేసే 3750 కిలోల150 బస్తాల నకిలీ పత్తి విత్తనాలు, ఒక మొబైల్ ఫోన్, ఐచర్ గూడ్స్ వాహనం స్వాధీనం చేసుకొని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విలేకరుల సమావేశంలో మేడ్చల్ ఎస్ఓటి డిసిపి డి.శ్రీనివాస్, అడిషనల్ డిసిపి ఎ.విశ్వప్రసాద్, పేట్ బషీరాబాద్ ఏసిపి కె.రాములు, ఇన్స్పెక్టర్ ఆర్.శ్యాంసుందర్ రెడ్డి, శామీర్‌పేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్. శ్రీనాథ్, డిఐ గంగాధర్, ఎస్సైలు కె.హారిక, పరశురాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు

నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్.రమేష్ రైతులకు సూచించారు. దేశంలో నిషేదితమైన బిజీ 3/ హెర్బీ పత్తి సాగు చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం కలిగిస్తాయని, భూమి సారాన్ని దెబ్బతీస్తాయని, తద్వారా రైతులకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్లు, ఏజెంట్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముడుతున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

జడ్చర్ల, మార్చి 20 (జనం సాక్షి) : వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ, ఎం.పి.అర్, ఏ.పి.ఓ లతో సమావేశం నిర్వహించి తాగునీటి సమస్య, విద్యుత్, పంటల పరిస్థితిపై కలెక్టర్ సమీక్షించారు. జడ్చర్ల పట్టణం, మండలంలో ప్రస్తుతం త్రాగు నీటి సమస్య అంతగా లేదని, త్రాగు నీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే పలు చర్యలు చేపట్టారని, మల్లెబోయిన్ పల్లిలో అదనపు పంప్ సెట్ లతో త్రాగు నీరు సరఫరాకు ఇబ్బంది లేకుండా వారం రోజుల్లో పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో వరి సాగు విస్తీర్ణం, భూగర్భ జలాలు ఇంకి పంటలు ఎండి పోయిన వివరాలు వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. మామిడికుంట చెరువు, ఇతర చెరువులు ఎఫ్.టిఎల్, బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణ చేయకుండా చూడాలని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాల్ సెంటర్ల నుంచి దరఖాస్తు దారులందరికి ఫోన్ చేసి ఫీజు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు ఈ నెల 31 లోగా ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందే అవకాశం వినియోగించుకోవాలని వారికి అవగాహన కలిగించాలని అన్నారు. అనంతరం పోచమ్మ గడ్డ తండాలో రైతు భిక్యా వరి పొలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 3 ఎకరాల్లో వరి పైరు వేసుకున్న అతని పొలం భూగర్భ జలాలు ఇంకి పోవడంతో వరి పైరు ఎండి పోయిందని, రైతులకు ఉన్న నీటిని పొదుపుగా వాడుకొని పంటలు ఎండి పోకుండా సలహాలు, సూచనలు అంద చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. తహసిల్దార్ నర్సింహ రావు, ఎం.పి.డి. ఓ విజయ్ కుమార్, ఎం.పి. ఓ సరిత, వ్యవసాయ శాఖ ఏ.డి.ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్, మిషన్ భగీరథ, విద్యుత్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
21 మార్చి 2025

పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి) : శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, కాబట్టి పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ మలక్పేట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో పోలీసులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వీరితోపాటు రాష్ట్ర బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అపర్ణ, ఐఎంఏ అధ్యక్షులు బాబు, యశోద ఆసుపత్రి జనరల్ సర్జన్ శ్రావ్య సింధు తదితరులు వేదికపై హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, కాబట్టి పోలీసులు

తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా మనకి ఏవైనా రోగాలు వచ్చే అవకాశం ఉంటే ముందుగానే తెలుసుకొని జాగ్రత్త చర్యలు తీసుకోగలుగుతామని చెప్పారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా మిషన్ మధుమేహ, టీబీ వంటి కార్యక్రమాలతో ప్రజలందరికీ పరీక్షలు చేసి వాటిపై ముందస్తుగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపు ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉండి శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేగారెడ్డికి పోలీసు శాఖ తరఫున శాలువా కప్పి సన్మానం చేశారు. వారితోపాటు రాష్ట్ర బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అపర్ణ, ఐఎంఈ అధ్యక్షుడు బాబు, డాక్టర్ ఇంద్రనిల్, యశోద ఆసుపత్రి జనరల్ సర్జన్ని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఉమామహేశ్వర్, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు శాఖ సిబ్బంది, వైద్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

250 గ్రాముల గంజాయి పట్టివేత

తూప్రాన్, మార్చి 20 (జనం సాక్షి) : మనోహరబాద్ మండలం కాళ్ళకల్ పారిశ్రామిక వాడలో 205 గ్రాముల గంజాయి సరఫరా చేస్తున్న సర్కార్ పార్థు అనే యువకుడి తో పాటు ద్విచక్ర హహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ టాస్క్ ఫోర్స్ సిఐ భూపాల్ తెలిపారు. మెదక్ జిల్లా ఎక్సైజ్ సూపరడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం తో కళ్లకల్ పారిశ్రామిక వాడాలో బైక్ పై తిరుగుతూ లేబర్కు గంజాయి ప్యాకెట్ల రూపంలో అమ్మకాలు చేస్తున్నాడని సమాచారంతో అతని పసిగట్టి అనుమానాస్పదంగా కనిపంచడం తో చుట్టుముట్టి తనిఖీ చేయగా ప్లాస్టిక్ కవర్ లో 205 గ్రాముల గంజాయి దొరికినట్లు అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు సిఐ భూపాల్ తెలిపారు.

మన ఇసుక వాహనం ద్వారానే బుక్ చేయండి

● మైనింగ్ ఎస్ఆర్ఓ ఈ.గోపాల్ గౌడ్

రాజోలి, మార్చి 20 (జనంసాక్షి) : నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకు నాణ్యమైన ఇసుకను పొందాలని మైనింగ్ ఎస్ఆర్ఓ ఈ.గోపాల్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని పట్టణ, పల్లె గ్రామ ప్రజలు తమ గృహ నిర్మాణ అవసరాల కోసం మీ సేవలో కానీ, ఇసుక వాహనం యాప్లో ఇసుకను మనకు ఇష్టమున్న రీచ్ నుంచి బుక్ చేసుకుంటే 48 గంటల్లో నాణ్యమైన ఇసుక ఇంటి వద్దకు చేరుతుందన్నారు. జిల్లాలోని 8 ఇసుక రీచ్లను మైనింగ్ శాఖచే గుర్తించామని, మన ఇసుక వాహనం ద్వారా ప్రజలు ఇసుకను కొనుగోలు చేసి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వచ్చే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని గృహ నిర్మాణం చేపట్టే, చేస్తున్న యాజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఆర్ఓ గోపాల్ గౌడ్ సూచించారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి

సిద్దిపేట బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి) : పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే, హరీష్ రావు శుభాశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించామని, ఇందుకు విద్యా శాఖ యంత్రాంగం తో కలసి సమీక్ష నిర్వహించి, అన్ని వసతులు కలిపించామని చెప్పారు. గత రెండేళ్లలో ఉత్తీర్ణత లోనూ, ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలో మన జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ స్థానాన్ని నిలబెట్టుకొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలి. మీరంతా ఏకాగ్రత తో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఎల్ఆర్ఎస్ అనుమతి కోసం లబ్ధిదారుల ఆసక్తి

న్యాల్కల్, మార్చి 20 (జనం సాక్షి) : అనుమతు లేని ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న ఎల్ఆర్ఎస్ లో అనుమతి పొందేందుకు లబ్ధిదారులు ఆసక్తిని కనబరుస్తున్నారు. తాజాగా ఈ పాటికే ప్రభుత్వం 25 శాతం రాయితీ ప్రకటించింది. మండల కేంద్రమైన న్యాల్ కల్ లో 131 గాను ప్రస్తుతం 25 గురు లబ్ధిదారులు ఈ పాటికే అనుమతి కోసం పలువురు లబ్ధిదారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనరాజ్ రాజ్తో అనుమతి పొందారు.

నేటి నుండి పది ఫైనల్ పరీక్షలు

● ఏర్పాట్లను సిద్ధం చేసిన విద్యాశాఖ అధికారులు

న్యాల్కల్, మార్చి 20 (జనం సాక్షి) : ఈ నెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదవ తరగతి ఫైనల్ పరీక్షల ఏర్పాట్లకు మండల విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు న్యాల్ కల్ లోని శ్రీ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలకు చెందిన 416 గురు విద్యార్థునులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈ మేరకు న్యాల్ కల్, మెటల్ కుంట, హద్దునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. న్యాల్ కల్ లో 139 విద్యార్థునులకు గాను 11 గురు అధికారుల సిబ్బందిని నియమించారు. హద్దునూర్ లో 150 గురు విద్యార్థునులకు గాను 11 గురు అధికారుల సిబ్బందిని నియమించారు.

దృష్టి లోపం విద్యార్థులకు మెరుగైన చికిత్స

● జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 20 (జనం సాక్షి) : విద్యార్థులలో కంటి చూపు లోపాలని ముందుగా గుర్తించి మెరుగైన చికిత్సలు అందేలా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం సంగారెడ్డి శాంతినగర్లోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాల లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె కార్యక్రమం కింద దృష్టి లోపం ఉన్న పిల్లలకు కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాల లో దృష్టిలోపం ఉన్న 4792 మంది విద్యార్థులకు మొదటి దశ స్క్రీనింగ్ తర్వాత దృష్టిలోపం ఉన్నట్లు అధికారులు

గుర్తించినట్లు తెలిపారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులతో ఉత్తర్వులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని జ్యోతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

● ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

నారాయణఖేడ్, మార్చి 20 (జనం సాక్షి) : అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. గురువారం మనూర్ మండల పరిధిలోని దుద్దగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ ఆహయంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం

జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుంచి నిరుపేదలకు ఇల్లు ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వంమోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాజు, బ్రహ్మానంద రెడ్డి,మాజీ సర్పంచ్,సిద్దా రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,శివకాంత్ పాటిల్,శివాజీ పాటిల్, దూదగొండ గ్రామ ప్రజలు పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డ్రోన్తో తక్కువ ఖర్చు ఎక్కువ లాభం

● కలెక్టర్ క్రాంతి వల్లూరు

జోగిపేట, మార్చి 20 (జనం సాక్షి) : డ్రోన్ వినియోగం ద్వారా రైతులకు తక్కువ ఖర్చు ఎక్కువ లాభాలు వస్తాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు గురువారం నాడు జోగిపేటలో డి ఆర్ డి ఏ, సెర్ప్ ద్వారా మహిళలకు కిసాన్ డ్రోన్ ఆపరేటివ్ ట్రైనింగ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ఎరువులు క్రిమీ సంహారక మందులు వాడకంలో పది రోజుల ట్రైనింగ్ నడుస్తుందని ఇందులో 50 మంది పాల్గొన్నారు మీరు ఈ ట్రైనింగ్ పొందిన తర్వాత మీ కాళ్ళ మీద మీరు నిలబడాలని తెలిపారు డ్రోన్ ఆపరేటర్ నేర్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు గంటకు ఎకరా చొప్పున రోజుకు 20 గంటలు డ్రోన్ పనిచేస్తుందన్నారు దీని ద్వారా రైతుకు తక్కువ నీరు తక్కువ ఖర్చు తక్కువ డబ్బులు అవుతాయని

ఆమె పేర్కొన్నారు శిక్షణలో మహిళలు అన్ని మేలు కువలు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అధికారులు సర్ప్ అధికారులు జిల్లా వ్యవసాయ అధికారులు అందోల్ ఆర్డీవో పాండు అందోల్ తాసిల్దార్ విష్ణు సాగర్, ఎంపీడీవో రాజేష్ డిప్యూటీ తాసిల్దార్ మధుకర్ రెడ్డి ఇందిరా క్రాంతి పథకం ఏపిఎం మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు

● మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, మార్చి 20 (జనంసాక్షి) : తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం పక్షాన పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఏ పరీక్షలు రాసిన ఏ ఉన్నత శిఖరాలకు వెళ్ళిన పదవ తరగతి పరీక్షల మార్కుల మేమో ముఖ్యమైందని అన్నారు. విద్యార్థులు పరీక్షల కొరకు కస్టపడి చదివి, రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలి

● ఆరోగ్యవంతమైన పోలీసు వ్యవస్థ ఎంతో అవసరం

● వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి) : లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలని, ఆరోగ్య మంత్రమైన పోలీస్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాపోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన కలెక్టర్, ఎస్పీలతో కలిసి ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యవంతంగా ఉండాలని కోరుకుంటూ ఈ మెఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన జిల్లా పోలీస్ శాఖను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం, పోలీసు వైద్య సదుపాయాలపై, ప్రజా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని అందుకు అనుగుణంగానే వనపర్తి జిల్లాకు 502 బెడ్డెడ్ హాస్పిటల్ ను మంజూరు చేశారన్నారు. వనపర్తి జిల్లా ఆస్పత్రిలో అందించే వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట పట్టణంలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు మహిళల అరెస్టు

● 12 తులాల గోల్డ్, 6.5 తులాల సిల్వర్ రికవరీ

● డిఎస్పి శ్రీనివాసులు, సిఐ రవీందర్, ఎస్సైలు రమేష్, ఇందిరమ్మ ను అభినందించిన ఎస్పీ

అచ్చంపేట, మార్చి 20 (జనం సాక్షి) : పట్టణంలో వెంకటేశ్వర కాలనీలో జరిగిన దొంగతన సంబంధించి అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాస్ సీఐఎస్ఐలు ప్రత్యేక టీం ద్వారా అన్వేషణ చేసి నిందితులను పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తున్నామని ఎస్పి రఘునాథ్ గైక్వాడ్ తెలిపారు. గురువారం అచ్చంపేట డిఎస్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 16న పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ ఒక గృహంలో ఇద్దరు మహిళలు బురుకలు ధరించి.. దొంగతనానికి పాల్పడిన ఏ వన్ నిందితురాలు అచ్చంపేటకు చెందిన టైలరింగ్ పనులు చేస్తూ ఉన్న వలపట్ల అశ్విని, ఎ2గా పెంట్లవెల్లి గ్రామం హైదరాబాదులో నివాసం ఉంటున్న చాపలస్తావని అనే ఇద్దరు మహిళలు 12 తులాల బంగారం 6.5 కులాల సిల్వర్ దొంగిలించారని వివరించారు. ఏ వన్ నిందితురాలు అశ్విని పట్టణంలో టైలరింగ్ చేస్తున్న క్రమంలో తనకు పరిచయాలను పెంచుకొని వారి ఈ పరిస్థితులను ముందుగా రెక్కీ నిర్వహించి, ఆన్లైన్లో బురకలు కొనుగోలు చేసి పక్క ప్రణాళికతో హైదరాబాద్ కు చెందిన శ్రావణి తో కలిసి ఈ దొంగతనానికి పాల్పడ్డారన్నారు. ఆ దొంగలను పట్టుకునేందుకు అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ తమ స్పెషల్ టీం తో పాటు సిఐ రవీందర్, ఎస్సై రమేష్, ఇందిరమ్మ ఇతర పోలీసు సిబ్బంది చాకచక్యంగా సిసి ఫుటేజ్ లను పరిశీలించి ఒక ఇద్దరు నిందితులను గురువారం అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడంతో పాటు 12 తులాల బంగారాన్ని సిల్వర్ ను రికవరీ చేశారన్నారు. అందుకు స్పెషల్ టీం ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 20 (జనం సాక్షి) : రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం సంబంధిత ఎల్డిఎం నరసింహమూర్తి, డిఆర్డిఏపిడి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలసి ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వార్షిక ప్రణాళిక ప్రకారం వివిధ రంగాలలో రూ. 5857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, రూ. 3732.59 కోట్లు (63.72%) రుణాలు ఇవ్వడం జరిగింది. ఇందులో వ్యవసాయతర రుణాల లక్ష్యం రూ.3671 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో రూ. 2613.04 కోట్లు (71%) మంజూరు చేయటం జరిగింది. పంట రుణాల లక్ష్యం 2274 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో రూ. 1691.11 కోట్లు (74.36%) మంజూరు చేయటం జరిగింది. కలెక్టరు ప్రణాళిక ప్రకారం ఋణాలు మంజూరు చేయుచున్నందుకు బ్యాంకర్స్ ని అభినందించారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ వచ్చే వార్షిక ప్రణాళిక (2025-26) కొరకు నాబార్డ్ సిద్ధం చేసిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఎల్డీఎం నరసింహ మూర్తి, డీడీఎం నాబార్డ్ కృష్ణ తేజ, ఎల్డిఓ ఆర్బీఐ - రెహమాన్, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఆర్థిక చేయూత

● మంత్రి ధనసరి సీతక్క అనసూయ

మహబూబాబాద్ బ్యూరో, మార్చి 20 (జనం సాక్షి) : మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం పరిధిలో లక్ష్మీనర్సుపురం, కోడిపుంజుల తండా, మొట్ల తిమ్మాపురం, కోటగడ్డ, కొత్తగూడెం మండలం గాంధీ నగర్ గ్రామాలలో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీనర్సుపురంలో మూడు కోట్లతో నిర్మాణం, కోడిపుంజుల తండా లో కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణం, మొట్ల తిమ్మాపురం లో రెండు కోట్ల తో వంతెన నిర్మాణం, కోట గడ్డ లో 4.72 లక్షలతో రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు పట్టణాలు అనే తేడాలు లేకుండా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని, అందులో గిరిజన గ్రామాల ప్రజలు సౌకర్యార్థం

అంతర్గత రోడ్ల నిర్మాణం విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు చేయూతను అందించడానికి ప్రతి నియోజకవర్గానికి 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల యువతకు నాలుగు లక్షల ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని, మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను కల్పిస్తూ, అండగా ఉంటున్నామని, ఐ టి డి ఎ పరిధిలోని గిరిజన గ్రామాలలో సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు వివిధ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కొత్తగూడెం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో గిరిజన ఆశ్రమ సంక్షేమ ఉన్నత పాఠశాల, కళాశాలలో జగతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్లను అందజేసి ఆసక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. రైతు వేదికలో ఆడపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వాటి ద్వారా ఆడపడుచులు గౌరవప్రదంగా ఉందనీ కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

మనవారి కోసమైనా ఆరోగ్యంగా జీవించాలి

వరల్డ్ హెడ్ ఇంజూరీ డే సందర్భంగా రెనే హాస్పిటల్ వారి బైక్ ర్యాలీ విజయవంతం

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి) :

ప్రపంచ తల గాయాల అవగాహన దినం ను పురస్కరించుకొని రెనే హాస్పిటల్, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసు డిపార్ట్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో బైక్ ర్యాలీనీ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరికీ రోడ్డు ప్రమాదాల వల్ల తలకు బలమైన గాయాలు కావడం వల్ల నేడు దేశంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం లేదా శాశ్వత అంగ వైకల్యంతో నిండు జీవితాలు కోల్పోవడం జరుగుతోంది. ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఏసిపి వెంకట్ స్వామి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ.. బైక్ నడిపే ప్రతి క్షణం లేదా పిలియన్ రైడర్‌గా ప్రయాణించే సందర్భంలో విధిగా హెల్మెట్ ధరించాలని, మన వారి కోసమైనా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఈ బైక్ ర్యాలిని రెనే హాస్పిటల్ నుండి ప్రారంభించారు. ఈ ర్యాలీ మంచిర్యాల చౌరస్తా, గాంధీ రోడ్డు, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, బస్ స్టాండ్ ద్వారా గీతా భవన్ వద్ద గల తెలంగాణా చౌక్ వద్దకు చేరుకోవడం జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసు కమిషనర్ గౌస్ అలాం చేతుల మీదుగా సుమారు 200 మంది మున్సిపల్ కార్మికులు, అంబులెన్స్ డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది కి ఉచితంగా హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌస్ అలాం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డా. బంగారి స్వామి మాట్లాడుతూ సరైన సమయంలో కుటుంబానికి అంది వచ్చే వయసున్న సంతానాన్ని కోల్పోయే తల్లితండ్రులను తన కెరీర్ లో ఎంతో మందిని చూశానని అన్నారు. కేవలం వాహనం నడిపేవారే కాక వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, ఒక వేళ కార్ లో వెళితే తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఇన్ఫర్టిలిటి స్పెషలిస్ట్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని, వన్ టౌన్ సిఐ కోటేశ్, టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి, త్రీ టౌన్ సిఐ జాన్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ , రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫీజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఘన్ శ్యామ్, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, తెలంగాణా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనార్ధన్ రెడ్డి , తుమ్మల రమేష్ రెడ్డి, ఎస్ఆర్ శేఖర్ లతో పాటు సుమారు 300 మంది హెల్మెట్ ధరించిన బైక్ రైడర్ పాల్గొన్ని నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలి

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ బ్యూరో, మార్చి20, (జనంసాక్షి)

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మార్చి 8 మహిళా దినోత్సవం పుర స్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్య ంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, అధికారు లకు సమాఖ్య సభ్యులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారం భించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు నేడు తమ స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించ గలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమైన విషయమని తెలిపారు. జిల్లా పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకుగాను డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబా సిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు అందించుటకై కొయ్య బొమ్మల తయారీలో వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో పొనికి వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. సాంప్రదాయ పంటలు, సాంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు మళ్లే విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీనికోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారిగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్ ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమంకై బడ్జెట్లో మరిన్ని నిధులు కేటాయించాలి

బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరేందర్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 20 (జనంసాక్షి)

రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉన్నప్పటికీ బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ రూ 3,04,965 కోట్లలో బీసీల సంక్షేమం కోసం కేవలం 3.7 శాతంగా రూ 11,405 కోట్ల నిధులు కేటాయించడం వలన రాష్ట్రంలోని బీసీ సంఘాలు తీవ్ర నిరాశ, నిస్పృహకు లోనైయ్యారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ఆవేదనను వ్యక్తం చేశారు.గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీల నినాదం రోజు,రోజుకు బలపడుతున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నికల ముందు కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పారు. అసెంబ్లీలో బీసీలకు సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టడంతో పాటుగా,ఈ సంవత్సరము బీసీ సంక్షేమము కొరకు రూ 20 వేల కోట్లు కేటాయిస్తారని బీసీ వర్గాలు ఎంతగానో ఆశించి,బంగపడ్డారన్నారు. అంతరించి పోతున్న బీసీ కుల చేతివృతుల వారికి జీవనోపాధి కరువై, బ్రతకడం బరువై, వారి బ్రతుకులు చితికి పోతున్నాయని,వారినీ ఆదుకొనుటకై గత ప్రభుత్వము బీసీ బంధును ఏర్పాటు చేసి,కుటుంబానికి లక్ష రూపాయలు అందించడం జరిగిందని,అట్టి బీసీ బందుకు నిధులు కేటాయిం చలేదన్నారు.చేనేత రంగానికి కేవలం రూ 371 కోట్లకె పరిమితం చేశారని, ముదిరాజుల చేపల పెంపకం,గౌడన్నలకు మధ్యం దుకానాల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటుగా, గొల్ల కుర్మలకు రెండవ విడతలో గొర్రె పిల్లలు ఇవ్వడము వంటి అంశాలతో పాటుగా, బీసీ ఇతర కులాల చేతి వృత్తులకు సంబంధించిన అంశాల గురించి, బీసీ కులాల ఆర్థిక కార్పొరేషన్ల గురించి వాటికి నిధులు కేటాయింపు గురించి బడ్జెట్లో ప్రస్తావించక పోవడం బాధాకరమన్నారు.

బీసీ యువత,విద్యార్థి,మహిళ సంక్షేమం కొరకు మరియు బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందే విధంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ను సవరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వని పొలాస నరేందర్ కోరారు.బీసీ సంక్షేమం కొరకు కేటాయిస్తున్న బడ్జెట్ ను పూర్తిస్థాయిలో వినియోగించాలని, అదనపు బడ్జెట్ ను కేటాయించి బీసీలకు న్యాయం చేయాలన్నారు.

పండ్ల మార్కెట్ ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

వరంగల్ ప్రతినిధి, మార్చి 20(జనంసాక్షి)

పండ్ల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గురువారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ పరిధిలో గల ముసలమ్మ కుంటలో పది ఎకరాల విశాలమైన విస్తీర్ణ స్థలంలో ఏర్పాటుచేసిన పండ్ల మార్కెట్ వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి మంత్రి ప్రారంభించారు. మార్కెట్లో మామిడికాయల వేలం వేసి మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్లు వేలం ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతి పెద్దది ఏనుమాముల మార్కెట్ అని, ఈ మార్కెట్ కు ఆనుకొని ప్రత్యేకంగా పండ్ల క్రయవిక్రయాల కొరకు ప్రభుత్వం కేటాయిం చిన పది ఎకరాల స్థలంలో ప్రారంభించు కోవడం జరిగిందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సహకారంతో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండే విధంగా మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుండి నిధులుగా మంజూరుకి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. మార్కెట్కు వచ్చే రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించుటకు తన నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్కు చేరుకోవడానికి జి డబ్ల్యూ ఎం సి ద్వారా రోడ్డు వేయిస్తామన్నారు.ఈ మార్కెట్ ఏర్పాటు వల్ల ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేయడం వల్ల రైతులు పండించిన మామిడి పంటకు మంచి ధర పొందే అవకాశం ఉందన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వాట్సాప్ గ్రూప్ గ్రూప్ ద్వారా వ్యవసాయనాలు లేకుండా పండ్లను పండించడంపై సూచనలు చేస్తున్న పట్ల కలెక్టర్ ను అభినందించారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కె నాగరాజు మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో మార్కెట్లో అన్ని వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుం టామన్నారు. మార్కెట్లో వెంటనే కనీస సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ఫండ్స్ నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సందర్భంగా అధిక మామిడి పంట పండించిన రైతులకు మంత్రి ఎమ్మెల్యే కలెక్టర్లు సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వ్యవసాయ శాఖ శ్రీనివాస్ , డిప్యూటీ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్రావు, ఫ్రూట్ మర్చంట్ ప్రెసిడెంట్ వెల్ది సాంబయ్య, ట్రేడర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
రుద్రంగి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

రుద్రంగి మార్చి 20 (జనం సాక్షి)

అన్ని వర్గాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వం ధ్యేయం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 35 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ... బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, అలాగే రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తెలపడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా, నిబద్ధతతో కుల గణన నిర్వహించి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన చరిత్రలో ఒక మైలు రాయిగా నిలుస్తుంది. ఈ ప్రక్రియలో భాగస్వాములం కావడం మాకు గర్వకారణంగా ఉంది.. బలహీన వర్గాలు తమ హక్కుల సాధన కోసం చేసే పోరాటానికి పూర్తి మద్దతుగా నిలబడుతామన్నారు.చరిత్రలో నిలిచిపోయే రెండు ప్రధాన బిల్లులు ఆమోదం తెలపడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బిల్లు ప్రవేశపెట్టగా దాన్ని బలపరిచే అవకాశం మీ బిడ్డగా నాకు వచ్చిందన్నారు.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి పడిపోయేలా చేసింది అన్నారు..రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సమయంలో దేశంలో కుల గణన జరగాలని ఎవరి ఇస్సా ఎంతో తేలాలని వారికి అంత సంపద పంచాలని నిర్ణయించాడాని దానికి అనుగుణంగా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు పెంచడం జరిగిందన్నారు.సుమారు 93 వేల మంది ఉద్యోగులతో రాష్ట్రవ్యాప్తంగా కులగణన నిర్వహించి బీసీ జనాభా 56.37% ఉందని,కామారెడ్డి లో చెప్పిన విధంగా 42% బీసీ లకు కల్పించడం జరుగుతుందన్నారు. బీసీ బిల్లు శాసనసభలో ఆమోదం తెలపడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.మూడు దశాబ్దాల పోరాటం చేస్తే ప్రజా ప్రభుత్వంలో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి దేశంలోనే మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయడం జరుగుతుందన్నారు. మాదిగ మాదిగ ఉపకులాల కోసం ఈ వర్గీకరణ ఉపయోగపడుతుందన్నారు.ఎన్నో సమస్యలు ఎదురైనప్పటికీ క్రమ పద్ధతిలో షెడ్యూల్డు కులాల వర్గీకరణ అంశాన్ని ఒక కొలిక్కి తెచ్చామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు చెప్పారు. రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధిఅవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఆర్టీసీ ఉచిత ప్రయాణం వల్ల ఆడబిడ్డలకు 5005 కోట్ల లబ్ధి జరిగిందని ఇప్పటివరకు 149.63 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తద్వారా ఆర్టీసీ ఆక్యుపెన్సి రేషియో 94 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు.500 రూపాయల గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని ఇందుకోసం ఇప్పటివరకు 433 కోట్లు ఖర్చు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను 50 లక్షల కుటుంబాలకు అందజేస్తూ దానికోసం 1775.15 కోట్లు విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం చెల్లించిందన్నారు. 22,500 కోట్ల వేగంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇల్లు నిర్మిస్తామని తెలిపారు.రాష్ట్రంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తద్వారా 25.35 లక్షల మంది రైతులకు 20వేల 616 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు.. రైతు భరోసా సహాయాన్ని ఎకరానికి 12 వేల కోట్లు పెంచి ఇందుకోసం 18 వేల కోట్ల బడ్జెట్టు కేటాయించామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12,000 చెల్లిస్తున్నాం అన్నారు..సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించి ఇప్పటివరకు 1206 కోట్ల రూపాయలను రైతు ఖాతాల్లోకి మళ్లించడంజరిగిందని తెలిపారు.రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.. ఇప్పటివరకు రుద్రంగి మండల పరిధిలో అనేక నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమలు

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి)

కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన ఉత్తుర్వులు గురువారం రోజు వెలువడ్డాయి. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

రిమ్స్ వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్ష

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి)

: రిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు వైద్య సిబ్బంది ముందుండాలని కలెక్టర్ అన్నారు. రిమ్స్ వైద్య కళాశాలలో బుధవారం సాయంత్రం రిమ్స్ డైరెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రికి వచ్చే వారందరూ పేద ప్రజలేనని పేదలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గైనకాలజీ డిపార్ట్మెంట్లో అన్ని రకాల డెలివరీస్ చేయాలని రిఫరల్ లేకుండా చూడాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు డెలివరీ నిమిత్తం వెళ్తున్నారని డెలివరీ కొరకు ప్రభుత్వ ఆసుపత్రి ,రిమ్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరం ఉన్న మహిళలకు టుబెట్టమి చేయడంలో ముందుండాలని తెలిపారు. అన్ని శాఖల ప్రొఫెసర్ల ను వారి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లు ను చూసుకునేందుకు పేషెంట్ కేర్లు ఉన్నారని రోగులకు ఎలాంటి అవసరాలు ఉన్న పేషంట్ కేర్ ద్వారానే చేయించాలని తెలిపారు. ఎక్స్రే ఈసీజీ స్కానింగ్ రక్త పరీక్షలు తోపాటు అన్ని రకాల పరీక్షలకు సంబందించి ప్రొఫెసర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నర్సింగ్ కళాశాలలో ఎన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయి ఏ ఏ పోస్టు ఖాళీల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు ప్రిన్సిపాల్ సమాధానం ఇస్తూ ఇటీవల ఈ ఏడాది ఎంఎస్సీ నర్సింగ్ కొరకు అప్లై చేశామని తెలిపారు 8 మంది స్టాఫ్ నర్సులను టీచింగ్ ఫ్యాకల్టీ కోసం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆర్ ఎం ఓ లు ఎంతమంది ఉన్నారు ఏమేం పని చేస్తున్నారు విధులు బాధ్యతలు ఏంటి అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ నీ ప్రభుత్వం ఐదు లక్షల నుంచి పది లక్షల పెంచిందని ఆరోగ్యశ్రీలో పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆన్నారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేంద్ర రాథోడ్, ఆస్పత్రి సూపరిండెంట్లు డాక్టర్ అశోక్ డాక్టర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

పెన్షనర్ల ఆరోగ్య సేవల కోసం మెడ్ ఫ్లాష్ యాప్ వినియోగంపై అవగాహన

హైదరాబాద్ (జనంసాక్షి) :

జలమండలిలో హెల్త్ కార్డు కలిగిన ఉద్యోగులు, పెన్షనర్లకు సులభతరమైన ఆరోగ్య సేవలు అందించడానికి రూపొందించిన మెడ్ ఫ్లాష్ అప్లికేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే ఉద్యోగులకు దీనిపై అవగాహన కల్పించగా తాజాగా పెన్షనర్లకు సైతం అప్లికేషన్ వినియోగం గురించి తెలియజేశారు. ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. బోర్డు ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ఈ యాప్ తీసుకొచ్చామన్నారు. వైద్య సేవల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగకుండా యాప్ ద్వారా సేవలు పొందే అవకాశం కల్పించామని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలో యాప్ ను ఉపయోగించి అంబులెన్స్ సేవలు సైతం పొందవచ్చన్నారు. ఈ యాప్ రూపొందించిన వారిని ఈడీ ప్రశంసించారు. దాదాపు వంద మందికిపైగా పెన్షనర్లు పాల్గొన్నారు. వారందరి ఫోన్లలో యాప్ ఇన్ స్టాల్ చేసి ఎలా వినియోగించాలో తెలిపారు. ఈ యాప్ ను ఎండీ అశోక్ రెడ్డి ఈ నెల 10వ తేదీన లాంఛనంగా ప్రారంభించారు. హెల్త్ కార్డులు ఉన్న ఉద్యోగులకు ఇలాంటి క్యాష్ లెస్ సర్వీస్ అందించడం దేశంలోనే మొదటి సారి కావడం విశేషం. జలమండలిలో ఉద్యోగులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్స్ దాదాపు 6685 మందికి హెల్త్ కార్డులు ఉన్నారు. వీరితో పాటు వీరి మీద ఆధారపడిన వారందరు.. దీని ద్వారా సంవత్సరానికి రూ.3 లక్షల వరకు ఉచిత సేవలను పొందవచ్చు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రావిడెన్స్ ఇండియా ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెండ్ జ్యోతి బాల, పెన్షనర్లు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
21 మార్చి 2025

రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

- ఉగాది నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, ఐ అండ్ పిఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం

కల్లూరు, మార్చి 20 (జనం సాక్షి) : రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 4 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టి, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్లను కట్టే దిశగా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు మండలంలోని ఎర్రబోయినపల్లి పెద్దకోరు కొండి గ్రామాల్లో పర్యటించారు. పెద్ద కోరుకొండి గ్రామం ప్రధాన సెంటర్లో ఆర్ అండ్ బి రహదారి పక్కన గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టీజీ ఐడిసి చైర్మన్ ముప్వ విజయబాబు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పలువురు అధికారులతో కలిసి సిఆర్ఆర్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఒక కోటి77లక్షల 50వేలరూపాయలతో ఎర్ర బోయినపల్లి లో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా, పెద్ద కోరుకొండి గ్రామంలో బిఎంఎఫ్‌టి నిధులు..25 లక్షల రూపాయలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్, లైబ్రరీ, రీడింగ్ హాల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలోమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు కూడా చేస్తున్నామని అన్నారు. పేదలకు 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు లెవల్ తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ ముప్వా విజయ్ బాబు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ డాక్టర్ మట్టా దయానంద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఖమ్మం జిల్లా టెలికం అడ్వైజ్ కమిటీ డైరెక్టర్ యాసా వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి,కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్ తాసిల్దార్ పులిసాంబశివుడు, ఎంపిడివో దయాగలచంద్రశేఖర్, అగ్రికల్చరల్ ఏవో మాదాబత్తుల రూప, పంచాయతీరాజ్ డి ఈ రాంబాబు రిటైర్డ్ ఎంఈఓ కాకర్ల రంగారావు,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, బొల్లం రామారావు, మాదిరాజు అన్నంరాజు, కొండపల్లి శ్రీమన్నారాయణ, మర్సకట్ల బాలశౌరి, మచ్చ వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగట్ల పుల్లయ్య, బత్తుల రాము, కొమ్మినేని అర్జున్ రావు, పొట్రు శ్రీనివాసరావు, ఆళ్లకుంట నరసింహారావు, పాప బత్తిని నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్, మార్చి 20 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో గురువారం సాయంత్రం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనార్టీ సోదరులు రంజాన్ పండుగను పుష్కరించుకొని ఎంతో కఠినంగా ఉపవాసం చేస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు పెద్దపీట వేయడంతో పాటు వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అల్లాహ్ అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశం సైతం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహశీల్దార్ విఠల్, ఏసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వర్ రావు, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటి లింగం, మార్కెట్ కమిటీ ఇన్చార్జి చైర్మెన్ చీల శంకర్, వసంత్, తలారి నవీన్, తో తోపాటు కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ మత పెద్దలు, మైనార్టీ సోదరులు ఉన్నారు.

వాసుదేవ హాస్పిటల్ లో ఉచిత మెగా థైరాయిడ్ వైద్య శిబిరం

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి) : సమాజ సేవయే పరమావధిగా పనిచేస్తున్న తెలంగాణ శ్రీనివాసుల సేవా సమితి, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, వాసుదేవ హాస్పిటల్ సంయుక్తంగా గురువారం రోజు ఉచిత మెగా, థైరాయిడ్, వైద్య శిబిరాన్ని స్థానిక వాసుదేవ హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య భూమిక వహించిన వాసుదేవ హాస్పిటల్ అధినేత డా.ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, థైరాయిడ్ లోపం వల్ల మానవునిపై పడుతున్న దుష్ప్రభావాన్ని తద్వారా ఇతర అవయవాలు ఎదుర్కొనే తీరును రోగులకు అవగాహన కల్పించారు. అట్లే సమాజ సేవలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సాయపడి తరించాలని ఈ సందర్భంగా సమాజ సేవలో తన వంతు పాత్రను పోషిస్తున్న తెలంగాణ శ్రీనివాసుల సేవాసమితి కార్యవర్గాన్ని అభినందిస్తూ వారి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని అభిలషించారు. ఈ సందర్భంగా నిర్వహించిన థైరాయిడ్ శిబిరంలో సుమారు 150 నుండి 200 మంది రోగులకు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.ఎలగందుల శ్రీనివాస్, డా.బి.సునీల్ రాజ్, డా.రాజేంద్రప్రసాద్, డా.సాయి మేఘన, డా.సౌమ్య, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ నుండి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఈద కుమారస్వామి, గవర్నర్ చెరిమెల వెంకటేశ్వర్లు, చీకోటి శ్రీనివాస్ గాంధీ, పులాల శ్యామ్, తెలంగాణ శ్రీనివాసుల సేవా సమితి నుండి వ్యవస్థాపక చైర్మన్ పుట్టూరి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు పైడా శ్రీనివాస్, దూస శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, పడమటింటి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, గిరిధర్ శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో అత్యాధునిక సదుపాయాలతో మార్కెట్

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ మార్చి 21 (జనం సాక్షి) : పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గురువారం నాడు పట్టణంలోని ఫ్లైఓవర్ అండర్‌లో ఉన్న ఖాళీ స్థలాన్ని బైక్స్ పార్కింగ్, ఫ్రూట్, వెజిటేబుల్ మార్కెట్ ఏర్పాటు చేసి ప్రధాన రహదారిపై ఉన్నటువంటి చిరువ్యాపారులను మార్కెట్ కి తరలించే ప్రయత్నంలో భాగంగా సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్, ఇతరత అధికారులతో కలసి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని, హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్‌రోడ్‌లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారులు తోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పడం లేదనీ, తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యన్న ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించామని తేలియజేశారు. కొన్ని ఖానాలలో డీసీఎంలు, బొలెరోలు, జేసిబిలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని,ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయమని, విపరీతంగా పెరిగిన పట్టణ ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నామని, మిర్యాలగూడ అభివృద్ధి కోసం తమ అనుభవంతో ఎలాంటి సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జోష్ నింపిన అల్ఫోర్స్ బ్లింక్

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి) : ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహాకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ఆచార్య యు.ఉమేష్ కుమార్, ఉపకులపతి, శాతవాహన విశ్వవిద్యాలయం, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి, ఇతర అతిథులతో కలసి స్థానిక వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో " బ్లింక్" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని కోరారు. డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికబద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీయడానికై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయడం చాలా గొప్ప విషయమని, వారికి కావలసినటువంటి వనరులను కల్పించి అద్భుతాలు చేస్తూన్నారని తెలిపారు. విద్యార్థులకు గత 35 సం.లుగా నాణ్యతమైన విద్యనందించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని మీ సహాయసహకారాలతో అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేస్తూందని ఆశాభావం వ్యక్తం చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "జనని జనని", "ఛలో...ఛలో వచ్చిందమ్మా...ఆనందం తెచ్చిందమ్మ" మన వేడుకలు చాలా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ శాసనసభ్యులు గంగుల విస్తృత పర్యటన

కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి) : కరీంనగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విస్తృతంగా పర్యటించారు. మొదటగా కొత్తపెల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గంగులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాలను అందించి శాలువాతో సత్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినటువంటి సి ఆర్ ఆర్ నిధులు సుమారు నాలుగున్నర కోట్ల రూపాయలతో ఖాజీపూర్ నుండి ఐలవాని పల్లెకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. రోడ్డును నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గోపాలపూర్ వార్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు కోటిన్నర రూపాయల సి ఆర్ ఆర్ నిధుల ద్వారా గోపాలపూర్ నుండి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినప్పటికీ ప్రజలకు చేసింది శూన్యమని, కరీంనగర్ నియోజకవర్గంలో సాగు నీరంధక పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు అయినా నియోజకవర్గానికి ఒక్క రూపాయి మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కొత్తపెల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత- మహేష్, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, బి ఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, ఖాజీపూర్ మాజీ సర్పంచ్లు, శేఖర్ రావు, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, లింగయ్య, గోపాలపూర్ వార్డు లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నగర బి ఆర్ఎస్ శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ సర్పంచ్ ఊరడి మల్లారెడ్డి- మంజుల, ఉపసర్పంచులు సుంకిశాల సంపత్ రావు, అరే శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి, వైస్ చైర్మన్ గోనె నరసయ్య, బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

చింతపల్లి, మార్చి 20 (జనం సాక్షి) : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని కిష్టరాయిన్ పల్లి, పి కె మల్లేపల్లి, మోదుగుల మల్లేపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు తక్కళ్ళపల్లి గ్రామం నుండి మోదుగుల మల్లేపల్లి వరకు 4కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు....అనంతరం ఎమ్మెల్యేకి పలు గ్రామల నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి మాజీ సర్పంచులు ముచ్చర్ల యాదగిరి, కాయితీ జితేందర్ రెడ్డి, గుండ్లపల్లి అనిత నరసింహారెడ్డి, ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్, వుజ్జిని హేమలత నరేందర్ రావు, వాంకుడోత్ శక్రు నాయక్, పద్మ పూల్ సింగ్, మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్,మాజీ ఎంపీటీసీలు ఉప్పు శ్రీశైలం, దొంతం కమలమ్మ వెంకట నరసింహారెడ్డి, గుణమోని కొండల్ యాదవ్,అంగిరేకుల గోవర్ధన్, మాస మంజుల భాస్కర్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, మాజి ఉప సర్పంచ్ శోభ రాణి,యేసు ముద్దం కృష్ణయ్య, గోవిందు రవి, శతఘ్న రాజు, ఈరటి మల్లేష్, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత, పంచాయతీ రాజ్ ఏఈ వినయ్ నాయక్, వివిధ గ్రామాల పంచాయతీకార్యదర్శులు, ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకెళ్తున్న వెంకంపల్లి గ్రామం

నాగిరెడ్డిపేట్, మార్చి 19 (జనం సాక్షి) : మండలంలోని వెంకంపల్లి గ్రామం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 15 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్డు పనులు గ్రామంలో కొనసాగుతున్నాయి. సీసీ రోడ్లతో గ్రామం మరింత అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుంది. వెంకంపల్లి గ్రామం ఒక మాడల్ సిటీగా తయారవుతుంది. వెంకంపల్లి గ్రామం ఆహ్లాదకరమైన ప్రదేశంలో వెలసింది. చుట్టూ పంట పొలాలు,మంజీరా నది ప్రవాహం,కూత వేటు దూరంలో అతి ప్రాచీనమైన శైవ క్షేత్రం త్రిలింగేశ్వర ఆలయం ఉంది. అలాగే వెంకంపల్లి మీదుగా పాపన్నపేట్కు బీటీ రోడ్డు మార్గం మంజీరా నదిపై పెద్ద వంతెన ఉండడంతో గ్రామం చూడడానికి ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. దానికి తోడు వెంకంపల్లి గ్రామం వెలసినప్పటి నుండి గ్రామంలో ఒక్క మురికి కాలువలు లేవు. గ్రామం మొత్తం ఇంకుడు గుంతలు ఉండడంతో గ్రామంలో రోడ్లపై ఎలాంటి మురికి నీరు ప్రవహించదు. గ్రామస్తులు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటూ మంచి వ్యవసాయ పంటలను పండిస్తూ జీవనం గడుపుతున్నారు. అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరూ ఎడ్యుకేషన్ పరంగా విద్యావంతులు,ఉద్యోగస్తులు ఉన్నవారే. వెంకంపల్లి గ్రామస్తులు పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి నిత్యం వ్యవసాయం పనిచేస్తూ ఉంటారు. అలా పెద్ద మొత్తంలో వ్యవసాయం చేయడంలో మండలంలో వెంకంపల్లి పేరుగాంచింది. వ్యవసాయంలో ఎప్పుడు అధిక దిగుబడులను పొందుతారు. త్రిలింగేశ్వర ఆలయం చరిత్ర గురించి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అసెంబ్లీ సమావేశాలలో పలుమార్లు చర్చించారు. త్రిలింగేశ్వర ఆలయం అభివృద్ధి చెందినట్లయితే ఆహ్లాదకరమైన వెంకంపల్లి గ్రామాన్ని చూడడానికి కూడా ఎంతో అందంగా ఉంటుంది. త్రిలింగేశ్వర ఆలయానికి వచ్చే పర్యాటకులు వెంకంపల్లి గ్రామాన్ని కూడా చూడాలని తరలివస్తారని పలువురు తెలుపుతున్నారు. గ్రామంలో కొనసాగుతున్న సిసి రోడ్డు పనులను గురువారం తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు పనులు నాణ్యత చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ రాజ్ డిఇ గిరిధర్,ఏఈ పిచ్చయ్య ఉన్నారు.

ఎయిర్‌టెల్ మెరుపులు

మీ కలల సాకారం కోసం చోటి సిప్

ప్రారంభించిన కోటక్ మ్యూచువల్ ఫండ్

ముంబై, మార్చి 20 (జనంసాక్షి)
కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (కేఎంఏఎంసీ) / "కోటక్ మ్యూచువల్ ఫండ్") "చోటీ సిప్" సౌకర్యాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్ అన్ని అర్హత కలిగిన పథకాలకు చోటీ సిప్ అందుబాటులో ఉంటుంది. సెబీ, ఎఎంఎఫ్ఐ ఇటీవల చోటీ సిప్ (స్మాల్ టికెట్ సిప్)ను ప్రవేశపెట్టాయి. ఇది మరింత మంది భారతీయులను సంపద సృష్టి ప్రయాణంలోకి తీసుకురావడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. కెఎంఎఎంసి మేనేజింగ్ డైరెక్టర్ నీలేష్ షా మాట్లాడుతూ, "భారతదేశ జనాభాలో దాదాపు 5.4 కోట్ల మంది ప్రత్యేక పెట్టుబడిదారులు మాత్రమే మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు - ఇది చొచ్చుకు పోవడానికి భారీ, ఉపయోగించబడని అవకాశాన్ని వదిలివేస్తుంది. భారతీయ పొదుపుదా రులను ఆర్థిక స్వేచ్ఛకు దగ్గరగా తీసుకువస్తుంది. కొత్త పెట్టుబడిదారులను తీసుకురావడానికి, వారి మ్యూచువల్ ఫండ్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి క్రమబద్ధమైన పెట్టుబడి ప్రణాళికలు (సిప్ లు) ఒక అద్భుతమైన మార్గం. చోటి సిప్ ప్రారంభంతో, ఒక కొత్త పెట్టుబడిదారుడు కనీసం రూ. 250తో వారి సంపద సృష్టి ప్రయాణాన్ని ప్రారంభించవచ్చు. దీనిని మనం 'చోటి రకం - బడా కదం' అని పిలవవచ్చు" అని అన్నారు. ఈ చొరవ కొత్త పెట్టుబడిదారులు సిప్ ద్వారా కనిష్టంగా రూ. 250తో పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. "చోటీ సిప్" (చిన్న సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటంటే, ప్రవేశ అడ్డంకిని తగ్గించడం ద్వారా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అనేక మంది వినియోగదారులకు, ముఖ్యంగా మొదటిసారి పెట్టుబడిదారులకు మరింత అందుబాటులోకి తీసుకురావడం. పెట్టుబడిదారుడు ఇదివరకు, పరిశ్రమ స్థాయిలో ఏవైనా మ్యూచువల్ ఫండ్లలో (సిప్ లేదా లంప్సమ్) పెట్టుబడి పెట్టి ఉండకూడదు. పెట్టుబడిదారుడు గ్రోత్ ఆప్షన్‌లో పెట్టుబడి పెట్టాలి. నెలవారీగా కనీసం 60 వాయిదాలకు కట్టుబడి ఉండాలి. వాయిదాల చెల్లింపు ఎన్ఏసీహెచ్ లేదా యూపిఐ ఆటో-పే ద్వారా మాత్రమే చేయాలి. ఈ ప్లాన్ తమకు అనుకూలంగా ఉందో లేదో అనే సందేహం ఉంటే పెట్టుబడిదారులు తమ ఆర్థిక నిపుణులను మరియు పన్ను సలహాదారులను సంప్రదించాలి. కెఎంఎఎంసి ఎటువంటి రాబడి/భవిష్యత్ రాబడికి హామీ ఇవ్వదు లేదా వాగ్దానం చేయదు.

'అల్ట్రావయోలెట్' కోసం ఎగబడుతున్న జనం

రెండువారాల్లో 50000 బుకింగ్స్..

జనంసాక్షి: అల్ట్రావయోలెట్ టెస్సెరాక్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయిన.. రెండు వారాల్లోనే 50,000 బుకింగ్‌లను అందుకుంది. లాంచ్ సమయంలో ప్రకటించిన ధర మొదటి 10000 యూనిట్లకు మాత్రమే పరిమితం అని కంపెనీ వెల్లడించింది. కానీ ఈ ఆఫర్‌ను 50000 బుకింగ్‌లకు పొడిగించింది. మొత్తం బుకింగ్స్ దేశవ్యాప్తంగా ఉన్నాయి. రెండు వారాల క్రితం షాక్‌వేవ్ ఎలక్ట్రిక్ ఎండ్యూరో బైక్‌తో పాటు అల్ట్రావయోలెట్ టెస్సెరాక్ట్‌ను కూడా లాంచ్ అయింది. లాంచ్ సమయంలో, టెస్సెరాక్ట్‌ను రూ. 1.20 లక్షల ప్రారంభ ధరకు ఆవిష్కరించారు. ఈ ధర మొదటి 10,000 ప్రీ బుకింగ్‌లకు మాత్రమే చెల్లుతుందని బ్రాండ్ వెల్లడించింది. ఈ ప్రకటన తరువాత కేవలం 48 గంటల్లో 20,000 కంటే ఎక్కువ బుకింగ్‌లను పొందింది. దీంతో కంపెనీ ఈ ఆఫర్‌ను మరో 30,000 ప్రీ-బుకింగ్‌లకు విస్తరిస్తున్నట్లు నిర్ణయించింది. అల్ట్రావయొలెట్ టెస్సెరాక్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్ డెలివరీలు 2026 మొదటి త్రైమాసికంలో ప్రారంభమవుతాయి. ఇది ఒక ఫుల్ ఛార్జితో 261 కిమీ రేంజ్ అందిస్తుందని తెలుస్తోంది. కేవలం 100 రూపాయలతో రెండుసార్లు ఛార్జ్ చేయడం ద్వారా 500 కిలోమీటర్ల పరిధిని సాధించగలదని అల్ట్రావయోలెట్ పేర్కొంది. టెస్సెరాక్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్.. ఆన్‌బోర్డ్ నావిగేషన్‌తో కూడిన 7 ఇంచెస్ టచ్‌స్క్రీన్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, రెండు డాష్‌క్యామ్‌లు (ముందు, వెనుక), వైర్‌లెస్ ఛార్జింగ్, హ్యాండిల్‌బార్ కోసం హాప్టిక్ ఫీడ్‌బ్యాక్, డ్యూయల్ ఛానల్ ఏబీఎస్, డ్యూయల్ డిస్క్‌లు, ట్రాక్షన్ కంట్రోల్, హిల్ హోల్డ్, డైనమిక్ స్టెబిలిటీ కంట్రోల్ వంటివి పొందుతుంది. టెస్సెరాక్ట్ అనేది రాడార్ బేస్డ్ %ూణూూ% టెక్నాలజీతో కూడిన భారతదేశపు మొట్టమొదటి స్కూటర్. ఇది బ్లైండ్ స్పాట్ డిటెక్షన్, ఓవర్‌టేక్ అలర్ట్, కొలిజన్ అలర్ట్, లేన్ చేంజ్ అసిస్ట్ వంటి ఫీచర్స్ పొందుతుంది. ఈ స్కూటర్ ఫ్లోటింగ్ డీఆర్ఎల్, ఎల్ఈడీ టెయిల్‌ల్యాంప్‌లతో కూడిన డ్యూయల్ ఎల్ఈడీ ప్రొజెక్టర్ ల్యాంప్ పొందుతుంది. దీని అండర్ సీట్ స్టోరేజ్ 34 లీటర్లు.

మైక్రోసాఫ్ట్‌లో కీలక మార్పు..

ఉద్యోగులకు సత్య నాదెళ్ల లేఖలు

జనంసాక్షి: ప్రపంచ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తమ హెచ్ఆర్ విభాగంలో కీలక మార్పులు చేసింది. కార్ల్టన్ హెగన్ స్థానంలో అమీ కోల్ మన్‌ను కంపెనీ చీఫ్ పీపుల్ ఆఫీసర్‌గా నియమిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సత్య నాదెళ్ల నేరుగా ఉద్యోగులకు ఈ-మెయిల్ లేఖలు పంపించారు. దశాబ్దానికి పైగా మైక్రోసాఫ్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్‌గా సేవలందించిన హెగన్ "ఆఫీస్ ఆఫ్ స్ట్రాటజీ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్" ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కానున్నారు. నేరుగా సీఈవో సత్య నాదెళ్లకు రిపోర్ట్ చేసే ఈ హోదాను కొత్తగా సృష్టించారు. చీఫ్ పీపుల్ ఆఫీసర్ గా మైక్రోసాఫ్ట్ పై కార్ల్టన్ చూపిన ప్రభావాన్ని అతిశయోక్తిగా చెప్పలేమని సత్య నాదెళ్ల ఉద్యోగులకు పంపిన ఈమెయిల్ లో పేర్కొన్నారు. "గత పదేళ్లకు పైగా ఆమె మన సాంస్కృతిక పరివర్తనకు నాయకత్వం వహించారు. వృద్ధి మనస్తత్వాన్ని స్వీకరించి చురుకుదనంతో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, ప్రపంచ స్థాయి ప్రతిభను ఆకర్షించడానికి, నిలుపుకోవటానికి ఇది మనకు దోహదపడింది" అంటూ సత్య నాదెళ్ల ప్రశంసించారు. ఇక మైక్రోసాఫ్ట్ లో 25 ఏళ్లకు పైగా పనిచేసిన కోల్ మన్ ఇటీవల మానవ వనరులు, కార్పొరేట్ ఫంక్షన్లకు కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. సత్య నాదెళ్ల ఆమెను "నమ్మకమైన సలహాదారు" అని అభివర్ణించారు. ప్రపంచంలో టాప్ టెక్ కంపెనీలలో ఒకటిగా ఉన్న మైక్రోసాఫ్ట్‌కు ప్రపంచవ్యాప్తంగా సుమారు 2,28,000 మంది ఉద్యోగులు ఉన్నారు. అయితే పనితీరు నిర్వహణ ప్రక్రియను సమీక్ష చేపట్టిన మైక్రోసాఫ్ట్ గత జనవరి, ఫిబ్రవరి నెలల్లో దాదాపు 2,000 మంది ఉద్యోగులను తొలగించింది.

ఢిల్లీలో ఒక్కసారిగా తగ్గిన పెట్రోల్, డీజిల్ ధరలు

జనంసాక్షి: గత ఏడాది మార్చిలో పెట్రోల్, డీజిల్ ధరలు రెండు రూపాయలు తగ్గింది. ఆ తరువాత ధరల తగ్గుదల ఊసేలేదు. అయితే ఇప్పుడు ఇంధన ధరలను తగ్గించి, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశ్యంతో మోదీ ప్రభుత్వం ముందడుగు వేసింది. 2019-20లో పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా రూ.72.69, రూ.65.78 వద్ద ఉండేవి. 2023-24లో రూ.96.63, రూ. 89.53 వద్దకు చేరాయి. తాజాగా ఈ ధరలను రూ. 94.74, రూ. 87.64 వద్దకు (ఢిల్లీ) తీసుకువచ్చినట్లు కేంద్ర మంత్రి 'సురేష్ గోపి' పేర్కొన్నారు. దీన్ని బట్టి చూస్తే ఇంధన ధరలు సుమారు రెండు రూపాయల వరకు తగ్గినట్లు తెలుస్తోంది. ఇంధన ధరలు 2021-22 సమయంలో గరిష్ట స్థాయికి చేరాయి. ఆ తరువాత ప్రభుత్వం నవంబర్ 2021 - మే 2022లో పెట్రోల్ %ఉ% డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.13, రూ.16 తగ్గించింది. దీంతో ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం.. ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకున్న వివిధ చర్యల ఫలితంగా ఇంధన ధరలు తగ్గాయని సురేష్ గోపి అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించాలంటే.. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్ రేట్లను తగ్గించాలని సురేష్ గోపి సూచించారు. అంతర్జాతీయ ధరల పెరుగుదల నుంచి సామాన్య ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అంతే కాకుండా దిగుమతులను తగ్గించి.. పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని పెంచడం వంటివి కూడా చేస్తున్నట్లు సురేష్ గోపి వెల్లడించారు. ప్రస్తుతం తగ్గిన పెట్రోల్, డీజిల్ ధరలు ఢిల్లీకి మాత్రమే పరిమితం. ముంబై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడలలో పెట్రోల్ ధరలు రూ. 100 కంటే ఎక్కువే ఉంది.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 4.20	₹ 4.22

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

₹ 83,100 (22 క్యారెట్లు)	₹ 90,660 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 1,14,100

జొమాటోపై దివాలా పిటిషన్

ఎన్‌సీఎల్‌టీకి నోనా లైఫ్‌స్టైల్ అభ్యర్థన

న్యూఢిల్లీజనంసాక్షి: ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటోపై గతంలో దాఖలు చేసిన దివాలా పిటిషన్‌ను పునరుద్ధరించమంటూ జాతీయ కంపెనీ చట్ట ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్‌టీ)ని తాజాగా నోనా లైఫ్‌స్టైల్ ప్రయివేట్ లిమిటెడ్ అభ్యర్థించింది. జొమాటోకు ఆపరేషనల్ క్రెడిటర్ అయిన నోనా లైఫ్‌స్టైల్ 2024లో దివాలా చర్యలకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు ఎన్‌సీఎల్‌టీ అనుమతించలేదు. ఈ నేపథ్యంలో జోమాటోపై పిటిషన్‌ను పునరుద్ధరించవలసిందిగా దుస్తుల సరఫరాదారు నోనా లైఫ్‌స్టైల్ మరోసారి ఢిల్లీ ఎన్‌సీఎల్‌టీ బెంచ్‌ను ఆశ్రయించింది. జొమాటోపై కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియకు ఆదేశించవలసిందిగా అభ్యర్థించింది. అయితే ఇద్దరు సభ్యుల ఎన్‌సీఎల్‌టీ బెంచ్ విచారణను ఏప్రిల్‌కు వాయిదా వేసింది.

హమాస్‌తో లింకులు?

భారతీయ రీసెర్చర్ అరెస్ట్.. బహిష్కరణకు రంగం సిద్ధం

అగ్రరాజ్యంలో మరో భారతీయ వ్యక్తిపై బహిష్కరణ వేటు పడింది. హమాస్ సంస్థతో లింకులు ఉన్నాయన్న అభియోగాలతో బాదర్ ఖాన్ సూరి అనే రీసెర్చర్‌ను అక్కడి భద్రతా అధికారులు అరెస్ట్ చేశారు. త్వరలో ఆయన్ని భారత్‌కు తిరిగి పంపించేందుకు ప్రయత్నిస్తున్నామని అక్కడి అధికారులు ప్రకటించారు. అయితే ఈ చర్యలను సవాల్ చేస్తూ ఆయన కోర్టుకు ఎక్కారు. బాదర్ ఖాన్ సూరి(వాషింగ్టన్ జార్జిటౌన్ యూనివర్సిటీలో రీసెర్చర్‌గా ఉన్నారు. సోమవారం అర్ధరాత్రి వర్జినీయాలోని ఆయన నివాసం వద్ద ఫెడరల్ ఏజెంట్లు ఆయన్ని అరెస్ట్ చేశారు. ఆయన వీసా కూడా రద్దు చేసినట్లు యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ(తెలిపింది. పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్‌తో సంబంధాలు ఉండడం, సోషల్ మీడియాలో యూదు వ్యతిరేకతను ప్రచారం చేయడం లాంటి నేరాలకు పాల్పడినందుకుబాదర్ ఖాన్ సూరిని అదుపులోకి తీసుకున్నట్లు, ఆయన్ని భారత్‌కు పంపించే ప్రయత్నాల్లో ఉన్నట్లు డీహెచ్ఎస్ స్పష్టం చేసింది. మరోవైపు తన అరెస్ట్, తరలింపు ప్రయత్నాలను ఇమ్మిగ్రేషన్ కోర్టులో సూరి సవాల్ చేశారు. తన భార్య పాలస్తీనా మూలాలు ఉండడంతోనే ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించిందని, తనకు ఎలాంటి నేర చరిత లేదని తన పిటిషన్‌లో సూరి పేర్కొన్నారు.

'నాన్న డ్రమ్ములో ఉన్నాడు'..

చిన్నారి వ్యాఖ్యలపై నాన్నమ్మ ఆవేదన

మీరట్: ప్రియుడి మోజులో పడి భర్తను అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ వెలుగుచూసింది. భర్త హత్య అనంతరం.. ప్రియుడితో కలిసి ఆమె విహారయాత్రకు వెళ్లింది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ కేసులో మృతుడి కూతురు చేసిన వ్యాఖ్యల కారణంగా ఈ హత్యను ఆమె చూసి ఉండవచ్చని తెలుస్తోంది. మీరట్‌కు చెందిన మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్యకు సంబంధించి తాజాగా మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ హత్యను మృతుడి ఆరేళ్ల కుమార్తె చూసి ఉంటుందని సమాచారం. తన తండ్రి డ్రమ్ములో ఉన్నాడని ఆ పాప చుట్టుపక్కల వారికి చెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు మృతుడి తల్లి ఈ విషయాలను వెల్లడించారు. 'నాన్న డ్రమ్ములో ఉన్నాడు' అని ఆ చిన్నారి పొరుగింటి వారికి పదే పదే చెప్పడం గమనించిన ముస్కాన్ బాలికను వేరే చోటుకు పంపించేసింది' అని సౌరభ్ తల్లి రేణు దేవీ ఆవేదన వ్యక్తంచేశారు. సౌరభ్ తల్లి రేణు దేవీ మీడియాతో మాట్లాడుతూ.. నా కుమారుడు సౌరభ్‌ను అతడి భార్య ముస్కాన్, ఆమె ప్రియుడు కలిసి హత్య చేశారు. ఆ తర్వాత వారిద్దరూ కలిసి ట్రిప్‌కు వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత మరమ్మతుల కోసం వారు ఉంటున్న ఇంటి యజమాని కూలీలను తీసుకొచ్చారు. ఇంట్లో ఉన్న డ్రమ్మును వారు పైకి ఎత్తలేకపోయారు. దీంతో, లోపల ఏముందని అడిగితే చెత్తాచెదారం అని ముస్కాన్ చెప్పిందట. అనుమానం వచ్చి మూత తీయగా లోపల నుంచి దుర్వాసన వచ్చింది. దీంతో వారు పోలీసులకు సమాచారమిచ్చారు.

ఆదిత్య ఠాక్రే మెడకు 'దిశ' కేసు

బాంబే హైకోర్టును ఆశ్రయించిన దిశా సాలియన్ తండ్రి

ఆదిత్య ఠాక్రేపై తీవ్ర ఆరోపణలు, కేసు నమోదుకు వినతి

శివసేన (యూబీటీ) యువ నాయకుడు ఆదిత్య ఠాక్రేకు మళ్లీ తలనొప్పులు మొదలయ్యాయి. ఆయనకు వ్యతిరేకంగా దివంగత బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియన్ తండ్రి సతీష్ సాలియన్ కోర్టుకెక్కారు. తన కూతురు మరణం కేసులో ఠాక్రేను కస్టోడియల్ ఇంట్రాగేషన్ చేయాలని కోరుతూ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించి, ఆదిత్య ఠాక్రేపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఉన్నత న్యాయస్థానాన్ని కోరినట్టు పీటీఐ వెల్లడించింది. 2020, జూన్ 9న దిశా సాలియన్ అనుమానాస్పద పరిస్థితుల్లో చనిపోయింది. ముంబైలోని మలద్ ప్రాంతంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్ 14వ ఫ్లోర్ నుంచి పడిపోయి ఆమె ప్రాణాలు కోల్పోయింది. చనిపోవడానికి ముందు ప్రియుడు రోహన్, మరికొంత మందితో కలిసి ఆమె పార్టీలో పాల్గొంది. ఈ నేపథ్యంలో దిశపై లైంగిక దాడి చేసి చంపారన్న ఆరోపణలు వచ్చాయి. అయితే ముంబై పోలీసులు మాత్రం ప్రమాదవశాత్తు మరణించిందని కేసు నమోదు చేశారు. ఆమె ఆత్మహత్య చేసుకుందని కూడా వార్తలు వచ్చాయి. దిశ మరణించి వారం రోజులు కూడా గడవకముందే, అంటే 2020, జూన్ 14న బాంద్రాలోని తన అపార్ట్‌మెంట్‌లో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో వీరిద్దరి మరణాలకు ఏదైనా లింకు ఉందేమోనని అప్పట్లో అనుమానాలు రేగాయి. అయితే దిశా సాలియన్ ఆత్మహత్య చేసుకోలేదని, ఆమెపై లైంగిక దాడి చేసి హత్య చేశారని అప్పటి బీజేపీ ఎంపీ నారాయన్ రాణె ఆరోపించడంతో సంచలనం రేగింది. ఆమె మరణం వెనుక రాజకీయ నేతలు, బాలీవుడ్‌కు చెందిన వాళ్ల హస్తం ఉందని ఆరోపించారు. తనపై జరిగిన లైంగిక దాడి విషయాన్ని సుశాంత్‌తో దిశ చెప్పిందని.. దీంతో అతడిని వాళ్లు వేధించడం మొదలుపెట్టారని, అందుకే సుశాంత్ ప్రాణాలు తీసుకున్నాడని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే అంశాన్ని ఏక్‌నాథ్ షిండే క్యాంప్ ఎంపీ రాహుల్ షెవాలే 2022, డిసెంబర్‌లో లోక్‌సభలో లేవనెత్తారు. సుశాంత్ మృతి కేసులో ఆదిత్య ఠాక్రే ప్రమేయం ఉందా? సీబీఐ దర్యాప్తు ఎంతవరకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. తనపై ఆరోపణల్లో వాస్తవం లేదని అప్పట్లో ఆదిత్య ఠాక్రే కొట్టిపారేశారు. ఠాక్రేపై కేసు నమోదు చేసి విచారించాలని దిశ తండ్రి బాంబే హైకోర్టును ఆశ్రయించడంపై తాజాగా మరోసారి ఆయన పేరు తెరపైకి వచ్చింది. 'కోర్టులోనే తేల్చుకుంటా'.. దిశ కేసుపై ఆదిత్య ఠాక్రే! ఐదేళ్ల క్రితం చనిపోయిన నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశ సాలియన్ కేసులో ఊహించని మలుపు తిరిగింది. దిశ సాలియన్ ముంబైలోని ఓ భవనం నుంచి పడిపోవడంతో మరణించారు. పోలీసులు ప్రమాదవశాత్తూ సంభవించిన మరణంగా అప్పట్లో కేసు నమోదు చేశారు. తాజాగా శివసేన యూబీటీ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే, ఇతరులపై కేసు నమోదు చేయాలని దిశ తండ్రి సతీశ్ సాలియన్ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తన కుమార్తెది ప్రమాదవ శాత్తూ జరిగిన మరణం కాదని, ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టి, హతమార్చారని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఆదిత్య ఠాక్రే స్పందించారు. న్యాయ స్థానంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. దిశ సాలియన్ జూన్8,2020 ముంబైలోని మలాడ్ అనే ప్రాంతానికి చెందిన అపార్ట్‌మెంట్ 14వ ఫ్లోర్ నుంచి కిందపడి చనిపోయారు. విచారణ చేపట్టిన పోలీసులు యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్‌లో (ఏడీఆర్) ప్రమాదవశాత్తూ మరణించినట్లు కేసు నమోదు చేశారు. సరిగ్గా ఆ ఘటన జరిగిన ఆరురోజుల తర్వాత బాంద్రాలోని తన ఫ్లాట్‌లో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ అనుమానాదాస్పద స్థితిలో మరణించారు. దిశ సాలియన్, సుశాంత్ సింగ్ రోజుల వ్యవధిలో ఇద్దరూ అనుమానాస్పదంగా మరణించడంపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ప్రమాదవశాత్తూ పడి చనిపోయినట్లు తేల్చారు. పోలీసుల దర్యాప్తుపై దిశ తండ్రి సైతం సంతృప్తిని వ్యక్తం చేశారు. తమ కుమార్తె మరణంలో ఎలాంటి అనుమానం లేదని, కేసు దర్యాప్తుపై పూర్తిగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే అనూహ్యంగా ఐదేళ్ల తర్వాత దిశ సాలియన్ కేసు ఊహించని మలుపు తిరిగింది. గురువారం దిశ తండ్రి సతీష్ సాలియన్ సంచలన ఆరోపణలు చేస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లో జూన్ 8,2020లో దిశ తన ఇంట్లో పార్టీని ఏర్పాటు చేసిందని, ఆ పార్టీకి శివసేన యూబీటీ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే, అతని బాడీ గార్డ్‌లు, నటులు సూరజ్ పంచోలి, డినో మోరియాలు పాల్గొన్నారని తెలిపారు. పార్టీలో తన కుమార్తె సామూహిక అత్యాచారానికి గురైందని, బలవంతంగా, క్రూరంగా లైంగిక వేధింపులకు గురైంది' అని ఆమె తండ్రి పిటిషన్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో పలు అనుమానాలు వ్యక్తం చేశారు. కిందపడి దిశ చనిపోయిందని చెబుతున్నప్పటికీ ఆమె శరీరంలో ఒక్క ఫ్రాక్చర్ కూడా లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఘటనా స్థలంలో రక్తం లేదని అన్నారు. కేసులో నిందితుల్ని రక్షించేందుకు రాజకీయ పలుకుబడితో దిశ అటాప్సీ రిపోర్ట్‌ను సైతం మార్చారని తెలిపారు. అందుకు ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలే నిదర్శనమన్నారు. నిందితుల్ని కేసు నుంచి భయటపడేసేందుకు రాజకీయ పలుకుబడితో పోలీస్ శాఖ దిశ ప్రమాదవశాత్తూ మరణించారని బలం చేకూరేలా అటాప్సీ రిపోర్ట్‌ను మార్చారని పిటీషన్‌లో వెల్లడించారు. అంతేకాదు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు నాశనం చేయడం, సీసీటీవీ ఫుటేజీలను మార్చడం, పోస్టుమార్టం రిపోర్ట్‌పై ఎలాంటి అనాలసిస్ చేయకుండా హడావిడిగా దహన సంస్కారాలు చేశారని, పొలిటికల్ లీడర్ల ప్రోద్బలంతో పోలీసులు కేసును నీరు గార్చారని చెప్పారు. దిశ సాలియన్ తండ్రి సతీష్ సాలియన్ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో నటుడు సుంశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణాన్ని ప్రస్తావించారు. మరణించిన రోజే సుశాంత్ సింగ్ భౌతికకాయానికి పోస్టుమార్టం నిర్వహించారు. కానీ తన కుమార్తె డెడ్ బాడీని 50 గంటలు, అంతకంటే ఎక్కువ సమయం తీసుకుని పోస్టు మార్టం నిర్వహించారు. పోస్టు మార్టం ఆలస్యం వెనక లైంగిక దాడి సాక్ష్యాల్ని ధ్వంసం చేయడం, ప్రధాన నిందితుడు ఆదిత్యా ఠాక్రేను రక్షించే

కెన్నడీ హత్యకు కారకులెవరు?

సీఐఏ పరోక్ష పాత్రను బహిర్గతం చేసిన రహస్య పత్రాలు

తాజాగా 63వేల రహస్యపత్రాలు వెల్లడించిన ట్రంప్ సర్కార్

డల్లాస్(అమెరికా): కేవలం 43 ఏళ్లకే అగ్రరాజ్యానికి అధ్యక్షుడిగా జాన్ ఎఫ్.కెన్నడీ అధికారాన్ని కైవసం చేసుకోవడం ఎంత చరిత్రాత్మకమో ఆయన హత్యోదంతం అంతే వివాదాలు, మిస్టరీలతో అంతులేని రహస్యంగా మిగిలిపోయింది. ఇందులోని చిక్కుముడులను కొన్నింటిని విప్పేందుకు డొనాల్ట్ ట్రంప్ సర్కార్ ప్రయత్నాలు మొదలెట్టింది. దాదాపు 60 లక్షల పత్రాలు, ఫొటోలు, వీడియోలు, సౌండ్ రికార్డులు, సాక్ష్యాధారాల్లో గతంలో చాలావరకు బహిర్గతమైనా వాటి ద్వారా ఆయన హత్యకు కారణాలపై స్పష్టత రాలేదు. దీంతో మంగళవారం మరో 63,000 పేజీల కీలక సమాచారాన్ని అమెరికా నేషనల్ ఆర్కైవ్స్ అండ్ రికార్డ్స్ అడ్మినిస్ట్రేషన్ తాజాగా తమ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 1963 నవంబర్ 22వ తేదీన డల్లాస్‌లో అధ్యక్షుడు కెన్నడీ, భార్య జాక్వెలిన్‌తో కలిసి కారులో ప్రయాణిస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వందలమంది మద్దతుదారులకు అభివాదం చేస్తున్న సమయంలో కాల్పుల మోత మోగింది. ఈ సమయంలో కెన్నడీ బుల్లెట్ గాయాలతో ప్రాణాలు కోల్పోయారు. సమీపంలోని టెక్సాస్ స్కూల్‌బుక్ డిపాజిటరీ భవనం ఆరో అంతస్తులో తుపాకీతో ఉన్న 24 ఏళ్ల మాజీ నావికాదళ సైనికుడు లీ హార్వే ఓస్వాల్డ్‌ను పోలీసులు అరెస్ట్‌చేశారు. ఇక్కడే అసలు కథ మొదలైంది. హంతకుడిని పట్టుకు న్నామని భావించేలోపే అతడిని చంపేశారు. ఓ స్వాల్డ్‌ను రెండు రోజుల తర్వాత జైలుకు తరలిస్తున్న సమయంలో ఒక నైట్‌క్లబ్ యజమాని జాక్ రూబీ కాల్చి చంపాడు. అయితే కొంతకాలం తర్వాత జాక్‌రూబీ జైలులో ఉన్నప్పుడు ఊపిరి తిత్తిలో ధమనిలో రక్తం గడ్డకట్టి చనిపోయాడు. అసలు కెన్నడీని ఓస్వాల్డ్ ఎందుకు చంపాడు?. ఓస్వాల్డ్‌ను జాక్‌రూబీ ఎందుకు చంపాడు?. విదేశాల రహస్యాలను అధ్యక్షుడికి చేరవేయాల్సిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(సీఐఏ) తన వృత్తిధర్మానికి విరుద్ధంగా అధ్యక్షుడి పర్యటన వివరాలను శత్రుదేశాలకు చేరవేసిందని పలు పత్రాల్లో వెల్లడైంది. అయితే మొత్తం సీఐఏ వ్యవస్థకాకుండా సీఐఏలోని కొందరు ఏజెంట్లు అమెరికాకు వ్యతిరేకంగా పనిచేశారని తాజా పత్రాల్లో తేలింది.

ప్రాజెక్ట్ చీతా రూపకర్త అనుమానాస్పద మృతి

రియాద్: భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ కలల 'ప్రాజెక్ట్ చీతా'లో కీలకంగా వ్యవహరించిన ప్రముఖ పర్యావరణ పరి

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

కేజీవిబి వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలపై ఆరా

మరిపెడ మార్చి 20 (జనంసాక్షి) :

మరిపెడ మండలంలోని గిరిపురం ఎక్స్ రోడ్ లో గల కేజీవిబీ వసతి గృహం, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో పాఠశాలలలో తగిన సౌకర్యాలు కల్పిస్తూ రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, డైట్ మెనూ పక్కాగా పాటించాలని, సూచించారు,రాష్ట్రస్థాయిలో జిల్లాను అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు గత కొన్ని రోజుల నుండి ప్రణాళికా ప్రకారం విద్యాశాఖ ముందుకు వెళ్లిందని అందుకు అనుకూలంగా చర్యలు తీసుకొని ప్రతీ సబ్జెక్టు వారీగా విద్యాబోధనలు అందించడం జరిగిందని అన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహం లోని కిచెన్ షెడ్డు, తరగతి గదులను పరిసరాలను పరిశీలించి భోజనం సిద్ధం చేసే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం వడ్డించాలని సూచించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లవారీగా తగిన మందులు ఓఆర్ఎస్ సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలని, తీవ్రమైన ఎండల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామపంచాయతీలు మున్సిపల్ వారిగా విస్తృత ప్రచారం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. మందుల స్టాక్ రిజిస్టర్, హాజరు వివరాలను, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను తనిఖీ చేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిత్యం నిఘా

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ ప్రతినిధి, మార్చి 20(జనంసాక్షి)

చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తూ సమాచారాన్ని సేకరించడం స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కోరారు. గురువారం వరంగల్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధుల తీరు తెన్నులపై పోలీస్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని ఖచ్చితమైన సమయానికి అందజేయాలని, స్థానికంగా ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని,రౌడీ షీటర్ల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయడం, భూకజ్జా దారులకు పాల్పడే వారి సమాచారాన్ని సేకరించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో ఎక్కువ సమాయాన్ని కేటాయించాలని,భవిష్యత్తులో జరిగే సంఘటనలపై నిఘా వుండాలని. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ సమాచారాన్ని సేకరించాలని, పాస్‌పోర్ట్ విచారణ త్వరగా పూర్తి చేయాల్సిన మీ బాధ్యత మీపై వుందని. ముఖ్యంగా నీజాయితీగా పనిచేయాలని, ప్రతిభ కబరిచిన వారికి రివార్డు అందజేయబడుతాయని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కిర్తీ ప్రతిష్టలు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పైనే అధారపడి వున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేంద్ రెడ్డి, పార్థసారధి, రాజు, గురుస్వామి,శేకర్, సంజీవ్,చంద్రమోహన్,డి.ఏ.ఓ ఇషాక్‌తో పాటు ఎస్.ఐలు, ఏ.ఎస్.ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

పశు సంపదతో ఆర్థిక అభివృద్ధి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ

పాలకుర్తి, మార్చి 20 (జనంసాక్షి)

పశు సంపదతో రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో గల శ్రీ గౌరీ గోశాల ఆధ్వర్యం లో 62 గోవులను రైతులకు ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ సమక్షంలో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర శర్మ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గోశాల ద్వారా ఉచితంగా రైతులను ఆదుకోవడం అభినందనీయం అన్నారు. గోవులను కాపాడుకొని వాటి రక్షణకు పాటుపడాలని సూచించారు. ఉచితంగా గోవుల పంపిణీ సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి రైతులకు సూచించారు. ఉచితంగా పంపిణీ చేసిన గోశాల గోవులను రైతులు విక్రయించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, పాలకుర్తి ఎస్ఐలు దూలం పవన్ కుమార్, యాకూబ్ హుస్సేన్, బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్, ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, బిజెపి జిల్లా నాయకులు దుంపల సంపత్ లతో పాటు రైతులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో రూ.4.73 కోట్లతో అభివృద్ధి పనులు

శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి , మార్చి 20 (జనం సాక్షి):

భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మండలంలో వివిధ గ్రామాలలో గురువారం డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాలల్లో రూ.4.73 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారం గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ , యాదవ కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు. గొల్లబుద్ధారం గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు. దూదేకులపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో లక్ష్మీ దేవర ఆలయ కాంపౌండ్ వాల్ పనులు. ఆముదాలపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు. కొంపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్లు. గుడాడ్ పల్లి గ్రామంలో రూ.10 లక్షలతో రామాలయం దేవాలయం ప్రహరీ గోడ. గొర్లవీడు గ్రామంలో రూ.250 లక్షలతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు. నేరేడుపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్లు. మొరంచపల్లి గ్రామంలో రూ.130 లక్షలతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు.

ఎస్ఎం కొత్తపల్లి గ్రామంలో రూ.7.5 లక్షలతో సీసీ రోడ్లు. శ్యాంనగర్ గ్రామంలో రూ.35 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం, జీపీ భవనం ప్రహరీ గోడ పనులు.మండలంలో అభివృద్ధి పనులకు శంకుసాపనల కార్యక్రమంలో ఉన్న ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లోనే మొత్తం 12 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.2,30,000 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.పై అన్ని పనులకు శంకుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, అటవీ గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళుతున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు.

తలనీలాల టెండర్ కు కాంట్రాక్టర్లు కరువు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 20 (జనంసాక్షి) : తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దేవస్థానంలో తలనీలాల టెండర్ ప్రశ్నార్థకంగా మారింది. రెండు సంవత్సరాలకు గాను టెండర్ కాలపరిమితి ఈ సంవత్సరం ఏప్రిల్ 12 న గడువు ముగుస్తుంది.అంత లోపే ఆలయ అధికారులు టెండర్ పూర్తి చేయాల్సి ఉంది. గత మూడు నెలలుగా మూడుసార్లు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో కూడా ప్రకటనలు, ఈ-ప్రోక్యుమెంట్ ద్వారా కూడా ప్రకటనలు చేసిన టెండర్లలో పాల్గొనడానికి ఎవరూ రాకపోవడంతో వాయిదా పడుతుంది. ప్రస్తుతం నడుస్తున్న టెండర్ కాంట్రాక్టర్ ఇప్పటికే ఆలయానికి రూ 9 కోట్ల బాకీ ఉండడంతో తలనీలాలు ఆలయ అధికారులు ఆధీనంలోనే ఉంచుకున్నారు. ఇటీవల దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడిన కాంట్రాక్టర్ రెండు కోట్లు చెల్లించి డిసెంబర్ వరకు నిల్వ ఉన్న తలనీలాలను తీసుకెళ్లాడు. ఇంకా ఆరు కోట్ల వరకు దేవాలయానికి చెల్లించాల్సి ఉంది. గత ఆరు సంవత్సరాల క్రితం తలనీలాల టెండర్ ద్వారా రాజన్న ఆలయానికి రూ13 కోట్ల ఆదాయం,నాలుగు సంవత్సరాల క్రితం రూ 9 కోట్ల ఆదాయం,రెండు సంవత్సరాల క్రితం రూ 19 కోట్ల 8 వేల ఆదాయం వచ్చింది. ఈసారి మాత్రం మూడుసార్లు టెండర్ నిర్వహించిన ఒక్క కాంట్రాక్టర్ కూడా ముందుకు రాలేదు. నాలుగోసారి టెండర్ ప్రక్రియ కోసం మళ్లీ ప్రకటన చేసినా కూడా ఈసారి కూడా ఎవరు వస్తారో, రారో వేచి చూడాల్సి ఉంది.

సెస్ పరిధిని సోలార్ హబ్ గా మార్చేందుకు ప్రతిపాదనలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 20 (జనంసాక్షి)

ఇండో - జర్మన్ సహకారంతో సిరిసిల్ల లోని సహకార విత్యుత్ సంఘం సెస్ ను సోలార్ హబ్‌గా మార్చాలని ప్రతిపాదనలు చేశారు. గురువారము అంతర్జాతీయ వ్యవసాయ సహకార సంస్థ, అగ్రర్ కన్సల్టింగ్ జర్మనీ దాని చీఫ్ స్వెన్ గెల్హార్ నేతృత్వంలో వ్యవసాయ మరియు సహకార మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలిసి, తెలంగాణలో సహకార విద్యుత్ సరఫరా సంఘం సౌరశక్తికి మార్చ డానికి వారి ప్రణాళికలను వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 2,53,501 మంది వినియోగదారులను సౌరశక్తి ఉత్పత్తిదారులుగా మార్చడం దీని లక్షమన్నారు.గత సంవత్సరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చెన్నమనేని, సెస్ చైర్మన్ రామారావుతో కలిసి మంత్రిని కలిసి ప్రాజెక్టును అంచనా వేశారు.ఈ ప్రాజెక్టుకు నిధులు ప్రైవేట్ మరియు ప్రభుత్వ వనరులు,సెస్, జర్మన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ మరియు ఇతర ప్రైవేట్ పెట్టుబడిదారుల నుండి వస్తాయన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జర్మన్ చొరవను స్వాగతించి వెంటనే డిపిఆర్ కు ఆదేశించారు.ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ సీఏండీ శ్రీధర్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల నిరసన

ముస్తాబాద్, మార్చి 20 (జనంసాక్షి):

ముస్తాబాద్. గ్రామపంచాయతీ సపాయి కార్మికుల జీతాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మండలంలోని వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు ముస్తాబాద్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్మికులు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకపోతే మా కుటుంబ పోషణ ఎలా చేసేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సపాయి కార్మికుల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాబు, కార్మికులు రాములు, లక్ష్మణ్, పోచరాములు, బాలెళ్ళు, రమేష్, మల్లేష్, జల్ల లక్ష్మణ్ పాల్గొన్నారు

తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు

కామారెడ్డిలో 48 గ్రామాల్లో 53.36 లక్షల రూపాయల నిధులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 20 (జనంసాక్షి)

ప్రజలకు ఈ వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కామారెడ్డి శాసన సభ్యులతో కలిసి కామారెడ్డి శాసన సభ నియోజక వర్గంలో త్రాగునీటి సమస్యలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీఓ, డివిజనల్ పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో 48 గ్రామాలలో 53.36 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అట్టి నిధులతో ఆయా గ్రామాలలో పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసి త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 5 కొత్త ట్యాంకర్లు కొనుగోలు చేస్తున్నామని, పాతవి 3 ట్యాంకర్ల తో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో మరో 4 ట్యాంకర్లు కొనుగోళ్లు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ముంపు నిర్వాసితులకు ఊరట

331 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు

రేవల్లి, మార్చి 20 (జనంసాక్షి)

: రేవల్లి మండలంలోని బండారాయిపాకుల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం శంకుస్థాపన చేసి, ఐమాక్స్ వీధిదీపాలు ప్రారంభించారు. అనంతరం ఏదుల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన కొంకలపల్లి గ్రామస్తులకు 331మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. మరో 23 మందికి పెండింగ్ ఉందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రిజర్వాయర్ కోసం ఇండ్లు, భూములు, ఊరు కోల్పోయిన నిర్వాసితులకు గత ప్రభుత్వంలో ఆర్ఎన్ఆర్ సెంటర్లో పునర్వాసం కల్పించకుండా గాలికి వదిలేసారన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాసితుల లబ్ధిదారులను గుర్తించి ఇండ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, మరికొంత మందికి అలాగే 18 ఏళ్ల నిండిన వారికి కూడా ఇండ్ల పట్టాలు త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో నూతన తాసిల్దార్ కార్యాలన్నీ చేపట్టి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలిపిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరు గారేంటిలో భాగంగా గ్యాస్ సబ్సిడీ పొందని వారికోసం మండల అధికారులే తమ సొంత గ్రామానికి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం చెన్నారం గ్రామంలో ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యశీలరెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపు

బెల్లంపల్లి, మార్చి 20, (జనంసాక్షి)

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద కళాశాల డిగ్రీ అడ్మిషన్ల కరపత్రాలను పంపిణీ చేశారు. 2025-2026 విద్యా సంవత్సరానికి గాను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు చేరేలా వాళ్లను స్ఫూర్తి వంతం చేసేందుకు గాను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విశేషాలతో కూడిన కరపత్రాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన రూపొందించారు. వీటిని గురువారం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న బెల్లంపల్లి, కాసిపేట, మందమర్రి, రెబ్బెన, తిర్యాని, దహేగాం, తదితర పరీక్ష కేంద్రాల వద్ద ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు అందజేశారు. ఇందుకుగాను కళాశాల అధ్యాపకులు బృందాలుగా ఆయాచోట్లకు తరలి వెళ్లారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విశేషాలను వివరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఉన్నత డిగ్రీ విద్య అవకాశాన్ని ఉచితంగా పొందాలని సూచించారు. న్యాక్ గ్రేడ్ వంటి విశిష్టతలు కలిగిన బెల్లంపల్లి ప్రభుత్వ మరియు పీజీ కళాశాల బెల్లంపల్లి పరిసర ప్రాంత పేద విద్యార్థులకు ఉత్తమమైన ఉన్నత విద్యను అందిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులై ఉన్నత భవిష్యత్తు కోసం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో చేరాలని పిలుపునిచ్చారు. వివరాలకు 9959269975 సంప్రదించాలని తెలిపారు

ఆ రెండు గ్రామాల కల నెరవేరింది

ఆర్టీసీ బస్సు ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్

జగిత్యాల (జనంసాక్షి) :

జగిత్యాల జిల్లాలోని మనాల - తక్కళ్ళపల్లి గ్రామాల ప్రజలకు ఇన్నాళ్లకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. రెండు గ్రామల ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ రెండు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవడంపై రెండు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, రెండు గ్రామాల ప్రజలతో కలిసి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. మానాల నుంచి తక్కలపల్లి వరకు స్థానిక నాయకులు, ఆర్టీసీ అధికారులు, రెండు గ్రామాల ప్రయాణికుల తోటి కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా రెండు గ్రామాల ప్రజలు,
విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వ పాలనలో ఇప్పుడు ఆర్టీసీ సేవలను అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందన్నారు. ఆడబిడ్డలంతా ఆర్టీసీ ఉచిత ప్రయాణ సేవలపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. గత పాలకులకు ఎన్నో మార్లు విన్నవించుకున్న వారు కనికరించలేదని, అడగ్గానే తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి తెచ్చినందుకు ఎమ్మెల్సీ వెంకట్, ఎమ్మెల్యే సత్యంకు రెండు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గోదావరి జలాలను ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలి

కొత్తగూడ మార్చి 20 (జనంసాక్షి) :

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు గోదావరి జలాలను కొత్తగూడ,గంగారం ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందించి కొత్తగూడ మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు వినతి అందించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ గంగారం మండల ప్రజలకు ఎక్కువ శాతం వర్షాధారమైన పంటలే తప్ప మరే అవకాశం లేకుండా పోతుంది.అందుకు గోదావరి జలాలను గొలుసుకట్టు చెరువుల ద్వారా తాగు,సాగునీరు అందిస్తే రెండు పంటలు వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని వారు అన్నారు.

రికీ పాంటింగ్ పూజలు

ఐపీఎల్ 2025 కోసం అన్ని టీమ్స్ ప్రాక్టీస్ చేస్తుంటే ఓ టీమ్ మాత్రం పూజలు చేస్తోంది. అది కూడా ఏ సాధారణ పూజలు కాదు.. పెద్ద పెద్ద హోమాల రేంజ్‌లో చేస్తున్నారు. ఆ పూజలు చూస్తే ప్రత్యర్థులు కూడా భయపడి వారితో మ్యాచ్‌లు ఓడిపోయేలా ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ పుట్టినప్పటి నుంచి ఆడుతన్నా.. ఒక్కసారి కూడా ట్రోఫీ గెలవలేదు. వారితో పాటు ఢిల్లీ క్యాపిటల్స్, ఆర్సీబీ కూడా కప్పు కొట్టకపోయినా.. వాళ్లకున్నంత ఫ్యాన్ బేస్ కూడా పంజాబ్‌కు లేదని చెప్పుకోవచ్చు. ట్రోఫీ గెలిచేందుకు వాళ్లు చాలా సార్లు టీమ్‌లను మార్చేశారు. కెప్టెన్లను ఎన్ని సార్లు మార్చారో లెక్కేలేదు. అలాగే అనేక సార్లు జెర్సీలు, జెర్సీ రంగులు, లోగోలు ఏకంగా టీమ్ పేరు కూడా మార్చుకున్నారు. ఎన్ని మార్చినా, ఏం చేసినా వాళ్లకు కప్పు మాత్రం రాలేదు. అయితే ఈ సారి మాత్రం కప్పు కచ్చితంగా కొట్టాలనే ఉద్దేశంతో ఏకంగా భారీ భారీ పూజలు కూడా చేస్తున్నారు.అయితే ఈ పూజలో పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లతో పాటు ఆ జట్టు హెడ్ కోచ్, ఆస్ట్రేలియా దిగ్గజ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పాల్గొన్నాడు. అక్కడున్న పూజారులు పూజలు చేయిస్తుంటే.. ఆయన పూజలో పాల్గొన్నారు. ఈ పూజలు చూస్తుంటే ఈ సారి కప్పు పంజాబ్ కొట్టేలా ఉందని అభిమానులు సరదాగా కామెంట్ చేస్తున్నారు. మరి ఈ పూజలు పంజాబ్ కింగ్స్‌కు ఎంత వరకు కలిసి వస్తాయో, వారికి మొదటి ఐపీఎల్ ట్రోఫీని అందిస్తాయో లేదో చూడాలి. ఇక పోతే పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఓవరాల్‌గా పంజాబ్ టీమ్ కూడా బాగుంది.

హెచ్‌సీఏలో భారీ అవినీతి

రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో భారీ అవినీతి జరిగింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియానికి సంబంధించి కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగిందని తాజాగా ఈడీ జరిపిన విచారణలో తేలింది. రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. అప్పటి హెచ్‌సీఏ వైస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ సురేందర్ అగర్వాల్ కుటుంబంతో ఈ కుంభకోణానికి సంబంధాలు ఉన్నట్లు తేలింది. క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీల కొనుగోళ్లలో క్విడ్ ప్రొకో జరిగినట్టు గుర్తించింది. కాంట్రాక్ట్ కంపెనీల నుంచి సురేందర్ అగర్వాల్ కుటుంబ సభ్యుల అకౌంట్లకు మనీలాండరింగ్ జరిగినట్టు ఆధారాలు గుర్తించింది. దీంతో సురేందర్ అగర్వాల్, ఆయన భార్య, కొడుకు, కోడలికి చెందిన రూ.51.29 లక్షల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఈ మేరకు ఈడీ హైదరాబాద్ జోనల్ ఆఫీస్ తాజాగా ప్రకటన వెలువరించింది. భారత మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో వైస్ ప్రెసిండెంట్, ట్రెజరర్‌గా సురేందర్ అగర్వాల్ వ్యవహరించారు. వీరి హయాంలో 2019-2022 సంవత్సరాలకు గాను బీసీసీఐ నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అవసరమైన క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీలు, అగ్నిమాపక పరికరాలు పర్చేజ్ చేశారు. అయితే ఈ నిధుల్లో భారీగా అక్రమాలు జరిగినట్టు అప్పటి ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్‌లో వివరాలు బయటకు వచ్చాయి. దీంతో 2023 అక్టోబర్‌లో హెచ్‌సీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉప్పల్ పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. మనీలాండరింగ్ కోణంలో నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేసి, వివరాలు సేకరించింది. ఉప్పల్ స్టేడియానికి పరకరాల సప్లయ్ చేసేందుకు సారా స్పోర్ట్స్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్, బాడీ డ్రెంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చారు. సాధారణం కంటే కుట్రపూరితంగా అధిక ధరలతో లావాదేవీలు నిర్వహించడంతో, ఇలా అక్రమంగా వచ్చిన లాభాలు ఆయా కంపెనీల నుంచి సురేందర్ కుటుంబ సభ్యులకు బదిలీ అయ్యాయి. సురేందర్ భార్య పేరుతో ఉన్న కేబీ జ్యువెలర్స్‌కు, ఆయన కొడుకు అక్షిత్ అగర్వాల్ వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు సారా స్పోర్ట్స్ అకౌంట్ నుంచి రూ.17 లక్షలు జమ అయ్యాయి. అలాగే మరో సంస్థ ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా అక్షిత్ అకౌంట్‌కు రూ. 21.86 లక్షలు డిపాజిట్ అయ్యాయి. అలాగే బాడీ డ్రెంచ్ ఇండియా అకౌంట్ నుంచి రూ. 52 లక్షలు బదిలీ అయ్యాయని దర్యాప్తులో తేలింది. ఇలా క్విడ్ ప్రో కో విధానంలో సురేందర్ కుటుంబ సభ్యులకు మొత్తం రూ. 90.86 లక్షలు చేరినట్టు ఆధారాలు సేకరించింది. దీని అధారంగా కేసు నమోదు చేసిన ఈడీ, దర్యాప్తు చేస్తోంది. అయితే తాజాగా ఈ కుంభకోణంపై క్రికెట్ ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దేశవాళీలో హైదరబాద్ జట్టు ఆటతీరు అంతంతమాత్రమేనని, ఇక ఇలాంటి కుంభకోణాలతో అటు హైదరాబాద్, ఇటు తెలంగాణ పరువు మంట కలిసిందని వాపోతున్నరు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సీఎస్‌కేను నిషేధించండి!

బ్లాక్‌లో ఒక్కో టికెట్‌ను 10 రెట్లు పెంచి అమ్ముతున్నట్లు వార్తలు

అధిక ధరలకు విక్రయించారని మండిపడుతున్న అభిమానులు

చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ఫ్రాంచైజీని మరో రెండేళ్ల పాటు నిషేధించాలని ఆ జట్టు అభిమానులే డిమాండ్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ.. టికెట్ల విషయంలో అభిమానులను దారుణంగా మోసం చేసిందని ఆరోపిస్తున్నారు. టికెట్లను అధిక ధరలకు విక్రయించడమే కాకుండా.. సగం టికెట్లను మాత్రమే ఆన్‌లైన్‌లో పెట్టారని మండిపడుతున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మార్చి 23(ఆదివారం)న చెపాక్ మైదానం వేదికగా ముంబై ఇండియన్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు బుధవారమే ప్రారంభమయ్యాయి. చెన్నై చెపాక్ స్టేడియానికి 40 వేల సీటింగ్ కెపాసిటీ ఉండగా.. ఇందులో 35వేలకు పైగా టికెట్లను ఆన్‌లైన్ ద్వారా విక్రయించాలి. అయితే ఆన్‌లైన్‌లో రిలీజ్ చేసిన క్షణాల్లోనే టికెట్లన్నీ అయిపోయాయి. టికెట్ల కోసం గంటలకొద్దీ ఆన్‌లైన్ వేదికగా వేచి ఉన్నా.. దొరకలేదని, అసలు టికెట్లు ఆన్‌లైన్ ద్వారా అమ్మడం లేదని సీఎస్‌కే ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. స్టేడియంలోని సగం టికెట్లను తెలిసిన వారికే ఇస్తున్నారని, మరికొన్ని బ్లాక్‌లో అమ్ముతున్నారని ఫ్యాన్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. 40 వేల టికెట్లు మాత్రమే ఉండగా.. ఈ మ్యాచ్ కోసం రెండు లక్షల యాభై వేల మంది వేచి చూసినట్లు గణంకాలు చెబుతున్నాయి. చెన్నైలో ధోనీకి ఫుల్ క్రేజ్ ఉండటంతో పాటు ముంబై ఇండియన్స్ తరఫున రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ బరిలోకి దిగుతుండటం కూడా టికెట్లను డిమాండ్‌ను అమాంతం పెంచినట్లు తెలుస్తోంది.చెపాక్ స్టేడియంలో కనీస టికెట్ ధరనే రూ. 1400గా ఉండగా.. బ్లాక్‌లో ఒక్కో టికెట్‌ను 10 రెట్లు పెంచి అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్‌ను మరో రెండేళ్ల పాటు నిషేధం విధించాలని సోషల్ మీడియా వేదికగా ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. గతంలో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో పాటు రాజస్థాన్ రాయల్స్‌పై రెండేళ్ల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే.

క్రికెటర్లు అలా చేయడంలో తప్పు లేదు

ఈ లీగ్‌లో ఆడి చాలామంది ఆటగాళ్లు తక్కువ కాలంలోనే కోటీశ్వరులయ్యారు. రెండు, మూడు నెలల్లోనే కోట్లాది డబ్బు సంపాదించుకునే అవకాశం వస్తుండటంతో విదేశీ క్రికెటర్లు సైతం ఐపీఎల్‌లో ఆడటానికి మొగ్గుచూపుతున్నారు. స్టార్ క్రికెటర్లయితే ఒక్క ఏడాదిలో రూ.10 కోట్లకుపైగా ఆర్జిస్తున్నారు. ఈ క్రమంలో వారు తమ జాతీయ జట్టు మ్యాచ్లకు అందుబాటులో ఉండకుండా ఐపీఎల్ ఆడుతున్నారు. దీనిని పలువురు విమర్శిస్తున్నారు. డబ్బుల కోసం జాతీయ జట్టు అవసరాలను పట్టించుకోకుండా ఐపీఎల్లో ఆడటంపై మండిపడుతున్నారు. కానీ, ఆసీస్ మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ దీనిని సమర్థించాడు. విదేశీ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడటం కంటే ఐపీఎల కు ప్రాధాన్యత ఇస్తే తప్పేమీలేదన్నాడు.

జంపాకు నో ఛాన్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. మరో రెండు రోజుల్లో ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుంది. ఆదివారం ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది. గతేడాది తృటిలో టైటిల్ చేజార్చుకొని రన్నరప్‌గా నిలిచిన ఆరెంజ్ ఆర్మీ.. ఈసారి విజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంతో టీమ్ బలహీనతలను అధిగమించిన సన్‌రైజర్స్.. పేపర్‌పై భీకరంగా కనిపిస్తో ంది. ఇప్పటికే జట్టు ఆటగాళ్లంతా హైదరాబాద్ చేరి ముమ్మరం గా సాధన చేస్తున్నారు. తొలిమ్యాచ్ నుంచే సన్‌రైజర్స్ హైదరాబా ద్ తమ అత్యుత్తమ జట్టును బరిలోకి దించనుంది. ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో జట్టులో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో టీమ్ కాంబినేషన్ ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వేలానికి ముందే కోర్ టీమ్ సభ్యుల ను రిటైన్ చేసుకోవడం ఆరెంజ్ ఆర్మీకి కలిసొచ్చే అంశం. వేలానికి ముందే అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లను సన్‌రైజర్స్ రిటైన్ చేసుకుంది. గత సీజన్‌లో ఈ ఇద్దరూ పరుగుల విధ్వం సం సృష్టించారు. జట్టుకు అదిరిపోయే ఆరంభాలను అందించా రు. ఈ క్రమంలోనే ఈ జోడీనే మరోసారి సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనుంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. జట్టులోకి కొత్తగా వచ్చిన ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. అయితే టాప్-3 బ్యాటర్లు లెఫ్టాండర్సే కావడం సన్‌రైజర్స్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం ఆలోచిస్తే టాప్-3 బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయవచ్చు.మిడిలార్డర్‌లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు హెన్రీచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్ బరిలోకి దిగనున్నారు. గతేడాది నితీష్, క్లాసెన్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. అభినవ్ మనోహర్ కూడా చెలరేగితే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తిరుగుండదు. అభినవ్ మనోహర్‌కు ఫినిషర్‌గా గుర్తింపు ఉంది. ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ ఆడమ్ జంపాకు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు లేవు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అభినవ్ మనో హర్‌లు స్పిన్ బౌలింగ్ చేయగలరు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రాహుల్ చాహర్ బరిలోకి దిగనున్నాడు. ఈ క్రమంలోనే బ్యాటింగ్ డెప్త్ కోసం పేస్ ఆల్‌రౌండర్ అయిన వియాన్ మల్డర్‌ను ఆడించే అవకాశం ఉంది. ఉప్పల్ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనున్ననేపథ్యంలో సన్‌రైజర్స్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యత ఇవ్వనుంది. స్పిన్నర్ కావాలని భావిస్తే వియాన్ మల్డర్ స్థానంలో ఆడమ్ జంపా బరిలోకి దిగుతాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ పేస్ విభాగాన్ని ప్యాట్ కమిన్స్‌తో పాటు మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్ నడిపించనున్నారు. ఈ ముగ్గురికి నితీష్ కుమార్ రెడ్డి అండగా నిలవనున్నాడు. వియాన్ మల్డర్ బరిలోకి దిగితే అతను కూడా పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రాహుల్ చాహర్ ఆడనున్నాడు. అయితే సన్‌రైజర్స్ జట్టులో 11 మంది బ్యాటర్లకు బ్యాటింగ్ చేసే సామర్థ్యం ఉండటం కలిసొచ్చే అంశం. ఇంపాక్ట్ ప్లేయర్లుగా సమర్జిత్ సింగ్, సచిన్ బేబీలు ఆడనున్నారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా):
ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్, వియాన్ మల్డర్/ఆడమ్ జంపా, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, మహమ్మద్ షమీ, రాహుల్ చాహర్.
ఇంపాక్ట్ ప్లేయర్స్: సమర్జిత్ సింగ్, సచిన్ బేబీ

బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం తొలగింపు

ఐపీఎల్‌కు బీసిసిఐ గ్రీన్ సిగ్నల్

ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐ ఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజారిటీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడం వల్ల ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు. కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో సలైవా వాడటంపై నిషేధం విధించారని, ఇప్పుడు పరిస్థితులు మెరుగు పడిన నేపథ్యంలో తిరిగి ఆ వెసులుబాటును కల్పించాలని పలువురు క్రికెటర్లు కోరుతున్నారు. నిజానికి టెస్టుల్లో ఈ వెసులుబాటు వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. అయితే వైట్ బాల్ క్రికెట్లో కూడా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుందనే నేపథ్యంలోనే ఐపీఎల్ యాజమాన్యం ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపిందనే టాక్ నడుస్తోంది. ఇప్పటివరకు డీఆరెస్ అంటే డెసిషన్ రివ్యూ సిస్టమ్‌ను కేవలం ఔట్, నాటౌట్ , నోబాల్, వైడ్ బాల్ వరకే లీగ్‌లో వాడేవారు. ఈ ఎడిషన్ నుంచి హైట్ వైడ్ బాల్ కు కూడా వాడనున్నట్లు తెలుస్తోంది. బ్యాటర్ పై నుంచి బంతి వెళ్లినప్పుడు అది వైడ్ బాల్, అవునో కాదో తేల్చేందుకు డీఆరెస్ ను వాడేందుకు ఆటగాళ్లకు అనుమతి లభించనుంది. ఈ క్రమంలో ఆట మరింత ఆసక్తిగా మారనుంది. తాజాగా ఈ నిబంధన గురించి కూడా మీటింగ్‌లో చర్చించే అవకాశముంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే, ఈ నిబంధనను అమలు పరిచే అవకాశాలే ఎక్కువగాఉన్నాయి. ఈనెల 22 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుండగా, తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది.

నాకు అండగా నిలవండి : హార్దిక్ పాండ్యా

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ అభిమానులకు ఓ అభ్యర్థన చేశాడు. ఈ సారి తాను మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు హేళన చేయకుండా అండగా నిలవాలని కోరాడు. బ్యాటింగ్ చేసే సమయంలో.. టాస్ సందర్భంగా మైదానంలోకి వచ్చినప్పుడు తనను ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేసిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు కట్టబెట్టడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. సీజన్ మొత్తం అతనిపై విమర్శలు గుప్పించారు. టాస్ సమయంలో.. బ్యాటింగ్ చేసేటప్పుడు రోహిత్ అని గట్టిగా అరుస్తూ దారుణంగా అవమానించారు. కెప్టెన్సీ ఆఫర్‌తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడని, హార్దిక్ కారణంగానే రోహిత్ సారథ్యం కోల్పోయాడని ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు.

పెట్రోలింగ్ కానిస్టేబుల్‌ను ఢీకొన్న కారు

- అక్కడికక్కడే మృతి చెందిన కానిస్టేబుల్
- బాధిత కుటుంబాన్ని ఓదార్చిన ఎస్పీ రాజేష్

గాంధారి, మార్చి 20 (జనం సాక్షి) :
పోలీస్ కానిస్టేబుల్ పెట్రోలింగ్ చేస్తున్న ఇద్దరు కానిస్టేబుల్స్ గురువారం ఉదయం మూడు గంటల సమయంలో ఓ కారు ఢీకొని మృతిచెందిన సంఘటన అందరినీ కలిచివేసింది. కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో హనుమాన్ టిఫిన్ సెంటర్ వద్ద వడ్ల రవికుమార్, సుభాష్ కానిస్టేబుల్స్ ఇద్దరు బైక్‌పై వచ్చి పాయింట్ బుక్ రాద్దామని అక్కడ నిలబడ్డారు. ఇంతలోపే గాంధారి వైపు అతివేగంతో వస్తున్న కారు బైక్‌పై ఉన్న ఇరువురిని ఢీకొట్టగా రవికుమార్ అక్కడికక్కడే చనిపోగా సుభాష్ తృటిలో తప్పించుకొని గాయాల పాలయ్యాడు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద వడ్ల రవి మృతదేహాన్ని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సందర్శించి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంతకుముందు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి.. ధైర్యం చెప్పారు. ఎల్లప్పుడూ పోలీసు వ్యవస్థ రవి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.

మెదక్‌లో ఫేక్ బాబా.. పూజల పేరుతో అఘాయిత్యాలు

వివరాలు వెల్లడించిన ఎస్పీ

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి):
పూజల పేరుతో మహిళలపై అఘాయిత్యాలు చేస్తున్న ఫేక్ బాబాను మెదక్ పోలీసులు పట్టుకుని.. అరెస్ట్ చేసి గురువారం రిమాండుకు తరలించారు. మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడిం చారు. వేములవాడ జిల్లా అనుపురం గ్రామానికి చెందిన బుడగ జంగం బొమ్మెర బాపు స్వామి అలియాస్ శివ స్వామి జ్యోతిష్యం చెబుతూ ఆరోగ్యం మెరుగు పేరిట పలు పూజలు చేస్తుండేవాడు. మెదక్ జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో తిరుగుతూ వేములవాడకు చెందిన జ్యోతిష్యం శివ స్వామి పేరిట విజిటింగ్ కార్డు పంచుతూ సంచరిస్తున్నాడు. అతను నిమ్మ కాయ, పసుపు, కుంకుమ వాసనలు చూపిస్తూ నీటిలో నిద్ర మాత్రలు కలిపి తాగించేవాడు. సదరు మహిళ స్పృహ కోల్పోయిన తర్వాత ఆమెను శారీరకంగా అనుభవించి మొబైల్ లో వీడియోలు తీసేవాడు. కొన్ని రోజుల తర్వాత మహిళలకు ఫోన్ చేసి నగ్నంగా ఉన్న వీడియోలు ఉన్న విషయం చెప్పి బ్లాక్ మెయిల్ చేసేవాడు అని, దీనితో మహిళల ఆర్థిక స్తోమతను బట్టి వేల నుంచి లక్షలు డిమాండ్ చేసి వసూల్ చేశాడు. ఇతర జిల్లాల్లో కూడా ఇదే విధంగా జ్యోతిష్యం పేరుతో వసూలు చేసిన చరిత్ర స్వామికి ఉన్నట్టు గుర్తించం అని అన్నారు.

అధునాతన ఐ ఫోన్, బైక్ వినియోగం లాంటి రాజభోగాలు అనుభవిస్తున్నాడు. బాపు స్వామి చేస్తున్న బ్లాక్ మెయిల్ వ్యవహారం బాధితుల నుంచి పోలీసులకు సమాచారం రావడంతో నిఘా పెట్టి నర్సాపూర్ లో స్వామిని అదుపులోకి తీసుకున్నారు.

అనంతరం విచారణ జరిపి అతని మొబైల్ ఫోన్‌లో మహిళల నగ్న వీడియోలు, బ్లాక్ మెయిల్ చేసి వసూల్ చేసిన ఆన్ లైన్ వివరాలను పోలీసులు గుర్తించారు. అతడి వద్ద మంత్రాలకు సంబంధించిన సామాగ్రితో పాటు షర్న కోల, పసుపు, కుంకుమ, గజ్జెలు స్వాధీనం చేసుకున్నా రు. అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. జ్యోతిష్యం పేరిట వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఏడవ తరగ తి చదివిన స్వామి లాంటి వారు ఆరోగ్యం ఎలా బాగు చేస్తాడని గుర్తించాలన్నారు. మంత్రాలు, జ్యోతిష్యం లాంటివి నమ్మి మోసపో వద్దని, ఈలాంటి వారు గ్రామాలకు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నూరు శాతం ఫలితాలు సాధించేలా..

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి : ఎస్సీ డిడి కస్తాల సత్యనారాయణ

ఖమ్మం, (జనం సాక్షి): 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న వసతి గృహ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలని ఎస్సీ డి డి కస్తాల సత్యనారాయణ అన్నారు. పదో తరగతి పరీక్షల ప్రారంభ నేపథ్యంలో గురువారం ఖమ్మం లోని పలు ఎస్సీ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించినట్లు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సూచించారు. ఇష్టపడి చదివితేనే పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తామని అన్నారు. పరీక్ష హాల్లో పేపర్ ఇచ్చిన వెంటనే ఆందోళనకు గురి కావద్దని, విద్యార్థులు ప్రశ్నాపత్రాన్ని ఒకటికి రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. అప్పుడే ప్రతి ప్రశ్నకు జవాబు రాయగలుగుతామని అన్నారు. సబ్జెక్టు విషయంలో మీకు ఎలాంటి సందేహాలు వచ్చినా, వాటి నివృత్తి చేసేందుకు ట్యూటర్లను నియమించామని, వారి సూచనలు, సలహాలు తీసుకొని పరీక్షలను రాయాలని, మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ప్రతిరోజు విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. స్టడీ అవర్స్ సమయంలో సంక్షేమ అధికారులు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ, ప్రత్యేక మెనూలో భాగంగా బలవర్ధకమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులకు సంక్షేమ అధికారులు రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. పరీక్షల కాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైతే ఆరోగ్య విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వ వైద్యులతో వైద్య సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థులకు రవాణా విషయంలో ఎలాంటి అసౌకర్యం కలిగిన ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సంక్షేమ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ఏదైనా సమస్య ఎదురైతే ఏ ఎస్‌సిడిఓకి, తనకు వెంటనే తెలియజేయాలని కోరారు.

సికిల్ సెల్ నివారణ లక్ష్యంగా పనిచేయాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు

ములుగుప్రతినిధి, (జనంసాక్షి) : కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాను సారము ములుగులోని రోడ్డు మరియు భవనాల అతిథి గృహ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శిక్షకుల "సికిల్ సెల్ ఎనీమియా అవేర్నెస్ ట్రైనింగ్" శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని వచ్చిన ములుగు, జయశంకర్ భూపాలపల్లి జి

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
21 మార్చి 2025

బ్యాంకులకు వరుసగా నాలుగురోజులు సెలవులు

- యధావిధిగా ఆన్‌లైన్ సేవలు

న్యూఢిల్లీ, మార్చి 20 (జనంసాక్షి) : బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయి. వారాంతంతో పాటు బ్యాంకుల సమ్మె ఇందుకు కారణం. వచ్చే వారం దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెబాట పట్టనున్నాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మార్చి 23వ తేదీన అర్ధరాత్రి నుంచి మార్చి 25 వరకు సమ్మె కొనసాగనుంది. దీంతో ఆ రెండు రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో యూఎఫ్‌బీయూ సమ్మెకు పిలుపునిచ్చింది . రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులతో పాటు- ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 సోమ, మంగళవారం బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు- బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. బ్యాంకు సేవలు నిలిచిపోనున్నప్పటికీ ఆన్‌లైన్ సేవలు మాత్రం అందుబాటు-లో ఉండనున్నాయి. అలాగే ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. రెండు రోజుల పాటు సెలవులు, రెండు రోజుల పాటు- సమ్మె కారణంగా నగదు లావాదేవీలు, చెల్లింపులు, అడ్వాన్సులు వంటి బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించడం, అన్ని బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయడం, పనితీరు సమీక్షలను ఉపసంహరించుకోవడం, దాడుల నుంచి బ్యాంకు అధికారులు, సిబ్బందికి భద్రత కల్పించడం. గ్రాచ్యుటీ చట్టాన్ని సవరించడం వంటి డిమాండ్లతో బ్యాంకులు సమ్మె బాట పడుతున్నాయి.

అడిషనల్ కలెక్టర్ తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

- రాజకీయాల గురించి మాట్లాడవద్దని హితవు

జగిత్యాల, మార్చి 20 (జనంసాక్షి) : పలు సందర్భాల్లో అధికారుల మధ్య వివాదాలు తలెత్తడం అరుదుగా చూస్తుంటాం. ప్రోటోకాల్‌తో పాటు- కార్యక్రమాల ఏర్పాటు సంబంధిత విషయాల్లో అధికారులు, ఎమ్మెల్యేల మధ్య చిన్నపాటి వివాదాలు చెలరేగిన సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యేల మాటలను లెక్క చేయకుండా తమ ఇష్టానుసారంగా ప్రవర్తించిన అధికారులపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలు ఉన్నాయి.తాజాగా జగిత్యాల జిల్లాలోనూ ఇలాంటి ఘటన ఒకటి చోటు చేసుకుంది. జగిత్యాల అడిషనల్ కలెక్టర్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య నెలకొన్న వివాదం పెను దుమారాన్ని రూపుతోంది. జగిత్యాల అడిషనల్ కలెక్టర్ వర్సెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నట్లుగా పరిస్థితులు మారాయి. ఓ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీలత చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఓ అధికారిగా ఉంటూ ఇలాంటి కామెంట్స్ తగదని అన్నారు. యువతకు చెడు సంకేతాలు వెళ్తాయంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. దేశంలో పొలిటికల్ పొల్యూషన్ ఎక్కువైందని అడిషనల్ కలెక్టర్ శ్రీలత అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంశంపై మాట్లాడుతూ శ్రీలత ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే అడిషనల్ కలెక్టర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక బాధ్యతగల అధికారి ఇలా మాట్లడకూడదని సూచించారు. సీరియస్ అంశాన్ని జనరలైజ్ చేసి మాట్లాడకూడదని అన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల యువతకు చెడు సంకేతాలు వెళ్తాయని చెప్పుకొచ్చారు. బాధ్యత గల అధికారిగా ఉంటూ రాజకీయ నేతలా మాట్లాడవద్దని అడిషనల్ కలెక్టర్ శ్రీలతకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హితవుపలికారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు హాట్‌టాపిక్‌గా మారాయి.

ఓయూ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి

హైదరాబాద్, మార్చి 20 (జనంసాక్షి) : ప్రజాస్వామ్యబద్ధమైన విద్యార్థి నిరుద్యోగ శాంతియుత నిరసనలకి వ్యతిరేఖంగా ఓయూ రిజిస్ట్రార్ విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకునే విధంగా కృషి చేయాలని గురువారం మద్యాహ్నం టిపిసిసి అధ్యక్షులు, ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నిరుద్యోగ జెఏసి, ఓయూ జెఏసి నాయకులు కోటూరి మానవతారాయ్,కొప్పుల ప్రతాపరెడ్డి, అనీల్ కామ్డే,హేమంత్ చౌదరి,మల్యాల కార్తిక్ రెడ్డి, వంగూరి శివ,దోటి శ్రీనివాస్,విజయ్ తదిరులు పాల్గొన్నారు.

2016లో బెట్టింగ్ యాప్ యాడ్ చేశా

- తరవాత వారితో ఒప్పందం రద్దు చేసుకున్నా
- దానితో తనకు ఎలాంటి సంబంధం లేదు
- నటుడు ప్రకాశ్ రాజ్ వీడియో విడుదల

హైదరాబాద్, మార్చి 20(జనంసాక్షి) : ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌ల వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. వాటికి ప్రచారకర్తలుగా ఉన్న సినీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్‌పై పోలీసులు కేసు నమోదు చేసి, విచారణకు పిలుస్తున్నారు. ఈ జాబితాలో సీనియర్ నటుడు ప్రకాశ్‌రాజ్ పేరు కూడా ఉంది. ఈ వ్యవహారం తన దృష్టికి రావడంతో ప్రకాశ్‌రాజ్ స్పందించారు. ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం నేను ఒక విలేజ్‌కు షూటింగ్ కోసం వచ్చాను. ఆన్‌లైన్ గేమింగ్ యాప్ కేసుల గురించి, నేను చేసిన యాడ్ గురించి చర్చ జరుగుతోందని ఇప్పుడే నాకు తెలిసింది. అందరినీ ప్రశ్నించే నేను సమాధానం చెప్పాలి కదా! 'అలాంటి ప్రకటన ఎలా చేస్తారు'ని అందరూ నన్ను ప్రశ్నిస్తున్నారు. 2016లో ఆ యాడ్ నా దగ్గరకు వచ్చింది. చేసిన మాట నిజం. అది తప్పని కొద్ది నెలల్లోనే తెలుసుకున్నా. 2017లో నా అగ్రిమెంట్ పొడిగిస్తానని వాళ్లు అడిగితే, 'ఆ యాడ్ తెలియక చేశాను. ఏడాది కోసం అగ్రిమెంట్ అయిపోయింది కాబట్టి, వెంటనే దాన్ని ఆపమని మీకు చెప్పలేకపోయా. ఇక ఆ యాడ్‌ను ప్రసారం చేయొద్దు. నేనూ నటించను' అని చెప్పాను. దాని తర్వాత ఏ గేమింగ్ యాప్‌లకు ప్రచారకర్తగా పనిచేయలేదని తెలిపారు. 2021లో లో ఆ కంపెనీ ఇంకో కంపెనీకి అమ్మేస్తే, ఏదో సోషల్‌మీడియా వేదికలో నా ప్రకటన వాడారు. అందుకు వాళ్లకు లీగల్ నోటీ-సులు పంపాను. ఆ ప్రకటన తొలగించాలని వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించాను. వెంటనే వాళ్లు ఆపేశారు. ఇప్పుడు మళ్లీ అది లీకైంది. అందువల్లే ఈ సమాధానం చెబుతున్నా. ఇప్పటివరకూ పోలీస్‌శాఖ నుంచి నాకు ఎలాంటి సందేశం రాలేదు. వస్తే, వాళ్లకు వివరణ ఇస్తా. 9ఏళ్ల కిందట అదీ, ఏడాది కాంట్రాక్ట్ కోసం పనిచేసిన మాట వాస్తవం. మళ్లీ ఆ యాడ్ చేయలేదన్నది నిజం. ఈ సందర్భంగా మీ అందరికీ ఒక విషయం చెప్పాలనుకుంటు-న్నా. గేమింగ్ యాప్స్ ఒక వ్యసనం. యువత దీనికి దూరంగా ఉండండి. మీ జీవితం కోల్పోకండని ప్రకాశ్‌రాజ్ తెలిపారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్

స్టేషన్ ఘన్పూర్, మార్చి 20 (జనం సాక్షి) : స్టేషన్ ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో 20 వేలు లంచం తీసుకుంటూ సబ్ సబ్ రిజిస్టర్ రామకృష్ణ ఏసీబీకి పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో తన సిబ్బందితో కలిసి సబ్ రిజిస్టర్ కార్యాలయం పై దాడులు నిర్వహిం చారు.వివరాల ప్రకారం చిల్పూర్ మండలం వెంకటేశ్వ ర పల్లెకు చెందిన బట్టమేకల యాదగిరి తన ఇంటి స్థలాన్ని తన కుమారులు శివరాజు ధర్మరాజుల పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయమని కోరారు. ఇంటి రిజిస్ట్రేషన్ కోసం ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ తో 20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సబ్ రిజిస్టర్ రామకృష్ణ తో పాటు ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ ను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి సీతక్క

మహబూబాబాద్, మార్చి20 (జనంసాక్షి) : కొత్తగూడ మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సీతక్క సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు- పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్తగూడ మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించారు. కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

- రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి సురేఖ

వరంగల్ ప్రతినిధి, మార్చి 20 (జనంసాక్షి): వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

- క్యాట్ ఆదేశాలపై 24 వరకు హైకోర్టు స్టే

హైదరాబాద్, మార్చి 20 (జనంసాక్షి) : ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఏపీలో రిపోర్టు చేయాలంటూ డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులపై ఈనెల 24 వరకు స్టే విధించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ని ఆశ్రయించారు. స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. డీవోపీటీ-, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణ వాయిదా వేసింది. డీఓపీటీ- ఉత్తర్వుల మేరకు ఈనెల 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉండగా.. అభిషేక్ మహంతి హైకోర్టును ఆశ్రయించారు. డీఓపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటాయించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తెలంగాణకు చెందిన అభిషేక్ మహంతిని నిబంధనలకు విరుద్ధంగా ఏపీకీ కేటాయించారని ఆయన వాదించారు. గతంలో ఈ కేటాయింపులపై డీఓపీటీకి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందని, అఖిల భారత సర్వీసు అధికారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని మళ్లీ కేటాయింపులు చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు అభిషేక్ మహంతి తన స్థానికతతో పాటు సర్వీసు వివరాలన్నీ డీఓపీటీ-కి సమర్పించారని, వీటిని పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ ఏపీకీ కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పిటీ-షనర్ వాదనలు విన్న హైకోర్టు డీఓపీటీ-తో పాటు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

లెక్క తప్పిన బడ్జెట్ అంచనాలు

- గత బడ్జెట్ నిధుల ఖర్చుపై పొంతన ఏదీ?
- నియోజకవర్గానికి 3550 ఇల్లు ఎక్కడ
- మాజీమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ప్రశ్న

హైదరాబాద్, మార్చి20 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉన్నదని, అది తూతూ బడ్జెట్ అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం సికింద్రాబాద్‌లోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం బడ్జెట్‌లో ప్రకటించిన నిధులలో ఎంత మేర ఖర్చు పెట్టారో కూడా ప్రజలకు స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలనే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో పొందుపర్చడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు గత బడ్జెట్ లో కూడా ప్రకటించారని, ఎక్కడ ఇచ్చారో చూపిస్తారా అని ప్రశ్నించారు. అధికారం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించారని, అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం నాలాలలో పూడిక తొలగింపు పనులకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు పూడిక తొలగింపు పనులు ప్రారంభించలేదని, ఇంకెప్పుడు చేపడతారని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరంలో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటికి కటకట ఏర్పడిందని, ట్యాంకర్ లే దిక్కు అన్నట్లు-గా పరిస్థితి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వం ఊక దంపుడు ప్రసంగాలను మానుకోవాలని హితవు పలికారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. ఇప్పటి-కై-నా ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, లేకుంటే ప్రజల నుండి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురు కానున్నదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, సికింద్రాబాద్ తహసిల్దార్ పాండు నాయక్, అమీర్ పేట తహసిల్దార్ కార్యాలయ అధికారులు కిరణ్ కుమార్, కుమార స్వామి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రేమ్ కుమార్, శేఖర్, లక్ష్మిపతి, కూతురు నర్సింహ, రాజేష్ ముదిరాజ్, ఆంజనేయులు, మహేష్ యాదవ్, బలరాం, జమీర్, నోమాన్, వనం శ్రీనివాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల కోసం భూమి ఇచ్చే వారి మనవరాలు కూడా ఉద్యోగం పొందే హక్కు!

- హైకోర్టు ఆదేశం!

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

బొగ్గు గని కోసం భూమి ఇచ్చిన భూస్వాముల మనవరాళ్లకు కూడా ఉద్యోగాలు లభిస్తాయి. ఈ మేరకు బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ ఒక ఉత్తర్వు జారీ చేసింది. కుసుమ్ నామ్‌దేవ్ ఖాడే, కోల్ ఇండియా లిమిటెడ్‌కు వ్యతిరేకంగా ఉపాధి డిమాండ్ చేస్తూ బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ దాఖలు చేయడంలో ఎచ్ ఎం ఎస్ నాయకుడు శివకుమార్ యాదవ్ సహాయం చేశారు. పిటిషనర్ తాతగారి భూమిని వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ అక్టోబర్ 17, 2014న స్వాధీనం చేసుకుంది.మనవరాలు కుసుమ్ నామ్‌దేవ్ ఖాడే భూసేకరణకు బదులుగా వెస్ట్రన్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్లో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకుంది, కానీ మనవరాలికి ఉద్యోగం ఇవ్వకూడదనే నిబంధనను పేర్కొంటూ యాజమాన్యం దానిని తిరస్కరించింది. ఎచ్ ఎం ఎస్ నాయకుడు శివకుమార్ యాదవ్ ప్రయత్నాలతో, ఈ విషయానికి సంబంధించి నాగ్‌పూర్ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. ఈ కేసును విచారించిన హైకోర్టు 2025 మార్చి 11న ఈ విషయంపై తీర్పు వెలువరించింది. మనవరాలిని కుటుంబంలో భాగంగా పరిగణించరాదని వెస్ట్రన్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ సర్క్యులర్‌లో జారీ చేసిన ప్రకటనపై హైకోర్టు తన నిర్ణయంలో వ్యాఖ్యానించింది. హైకోర్టు డబ్ల్యూ సి ఎల్ సర్క్యులర్‌ను లింగ పక్షపాత విధానాన్ని కలిగి ఉందని పరిగణించింది. డబ్ల్యూసీఎల్ సర్క్యులర్‌ను తిరస్కరిస్తూనే, మనవరాలికి కూడా ఉద్యోగం కల్పించాలని హైకోర్టు ఆదేశం జారీ చేసింది.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, మార్చి 20 (జనంసాక్షి): జయశంకర్ భూపాల జిల్లా కాటారం మండల కేంద్రంలో జరిగిన పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు.. ఆత్మీయత మత సమరస్యానికి ప్రతి కాని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బి ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్‌లో మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కాటారం సబ్ డివిజన్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హాజరైన దావతులో కాటన్ సబ్ డివిజన్లో సుమారు 300 మందికి పైగా ముస్లిం సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ముస్లిం నాయకులు అజీజ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370